# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 277 | పేజీలు 14 | వెల 4/- | మంగళవారం 20 సెప్టెంబర్ 2025




## డిజిటల్ పాలన..
## ప్రజల జేబులో ప్రభుత్వం

- వాట్సప్ గవర్నెన్స్‌తో 751 సేవలు ఒక మెసేజ్ దూరంలో
- సాంకేతికతతో వేగవంతమైన, పారదర్శక పాలన
- సంజీవని ప్రాజెక్ట్.. హెల్త్ డేటాలో డిజిటల్ విప్లవం
- క్వాంటం వ్యాలీ, సెమీకండక్టర్లు.. టెక్ మేకింగ్ టర్నింగ్ పాయింట్
- డిజిటల్ మార్గంలో యువతకు ఉద్యోగావకాశాల వర్షం
- విశాఖలో జరిగిన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో సీఎం చంద్రబాబు


## జీఎస్టీ సంస్కరణలతో ఆటోమొబైల్ రంగానికి ఊతం



- 75 ఏళ్లు పూర్తి చేసుకున్న వరుణ్ గ్రూప్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- 'The Winnarian' బుక్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు దంపతులు
- ఆటోమొబైల్ రంగ అభివృద్ధి ప్రయాణం జీఎస్టీ మార్పులతో రంగం మరింత
- పెరుగుదల సాధించనున్నదని సీఎం వ్యాఖ్యలు
- కృష్ణా జిల్లా ప్రజల ప్రతిభ.. యువతకు ఉపాధి అవకాశాలు
- వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు

# ప్రతి నిర్ణయమూ రైతు కోసమే

- రైతు దిశగా ఐటీ ఆలోచనలు
- ప్రతి నెలా ఎమ్మెల్యేలు పొలాలను సందర్శించాలి
- మారుతున్న ఆహార అలవాట్లకు సరిపోయే పంటలు
- మైక్రో, డ్రిప్ ఇరిగేషన్‌తో నీటి ఆదా
- రసాయన వినియోగంపై జాగ్రత్త
- ఆక్వా రంగానికి రూ.1000 కోట్లు మద్దతు
- వ్యవసాయ, ఉద్యాన రంగాలపై సభలో సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- అసెంబ్లీలో వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రసంగం



*"అసెంబ్లీలో వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ వ్యవసాయం లాభసాటిగా మారాల్సిందే – ఇది మాది రైతు ప్రభుత్వం" అని స్పష్టం చేశారు. తాను తీసుకునే ప్రతి నిర్ణయమూ రైతుల సంక్షేమానికే అనే దృఢసంకల్పాన్ని తెలిపారు. ఐటీ రంగాన్ని ప్రోత్సహించినా, తన దృష్టి ఎప్పుడూ వ్యవసాయంపైనే ఉంటుందని చెప్పిన సీఎం... సాగునీరు, టెక్నాలజీ, మార్కెట్ వేదికలు, ధరల స్థిరీకరణ, ప్రకృతి సేద్యం, మైక్రో ఇరిగేషన్ వంటి రంగాల్లో తీసుకుంటున్న నిర్ణయాలన్నీ రైతును కేంద్రంగా చేసుకున్నాయన్నారు. ప్రజాప్రతినిధులంతా ప్రతి నెల పొలాల్లోకి వెళ్లి రైతులతో మమేకం కావాలని పిలుపునిస్తూ... రైతు బజార్లు నుంచి రియల్‌టైం వ్యవసాయ మార్కెట్ల వరకు వ్యవసాయం పునరుజ్జీవన దిశగా ముందుకు పోతుందని సీఎం వివరించారు. "రైతు జీవించాలి – ఆ దేశం అభివృద్ధి చెందాలి" అనే ఆశయంతో వ్యవసాయాన్ని పునరుద్ధరించేందుకు తీసుకుంటున్న నిర్ణయాలను ఆయన శాసనసభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు."*

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఆర్థిక మేలు

- తగ్గిన పన్నుల వల్ల ఉత్సవాలు మరింత సంతోషకరం
- చిన్న, మధ్యతరగతి వ్యాపారులకు పెద్ద లాభాలు
- ప్రజల కోసం సమగ్ర అవగాహనా కార్యక్రమాలు
- పేదలు, మధ్యతరగతికి సంక్షేమ సంకేతాలు
- భవిష్యత్ తరాల అభివృద్ధికి జీఎస్టీ కీలకం
- సులభమైన వ్యాపార వాతావరణానికి మద్దతు
- మేక్ ఇన్ ఇండియా లో భారతీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం
- దసరా-దీపావళి పండుగల్లో తగ్గిన ధరల సంతోషం
- ప్రజా భాగస్వామ్యంతో సాగుతున్న జీఎస్టీ ప్రచారం
- 65 వేలకు పైగా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు
- అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణల ప్రచారంపై సభలో సీఎం చంద్రబాబు ప్రకటన

### ప్రభుత్వ పాఠశాలల ఎదుట..
## 'నో అడ్మిషన్' బోర్డులే నా లక్ష్యం!




- విద్యలో విశ్వాసం.. ప్రభుత్వ పాఠశాలల పునఃపరిశీలన!"
- జీఓ 117 రద్దు.. పేదల విద్యకు కొత్త దిక్సూచి
- వన్ క్లాస్.. వన్ టీచర్ మోడల్‌తో విద్యా విప్లవం
- పాత జీఓల చెర నుండి విద్యార్థులకు విముక్తి!
- ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- పిల్లల చదువుకు మదర్ అక్కౌంట్‌లో రవాణా ఖర్చులు!
- మన బడి.. మన భవిష్యత్తు: బహుళ మార్పుల ప్రణాళిక
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

### రూ.150కోట్లతో
## అమరావతిలో వరల్డ్ క్లాస్ లైబ్రరీ

### 2 ఏళ్లలో సెంట్రల్ లైబ్రరీ పూర్తి లక్ష్యం

- 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు.. ప్రతి గ్రామానికి జ్ఞాన ద్వారం
- కొత్త జిల్లాల ప్రాతిపదికన 26 కొత్త గ్రంథాలయాలు
- పఠనాసక్తి పెంచేందుకు కమ్యూనిటీ కార్యక్రమాలు, కార్పొనిస్టుల భాగస్వామ్యం
- 100 కోట్ల దాతవిరాళం.. లైబ్రరీల అభివృద్ధికి కార్పొరేట్ భాగస్వామ్యం
- గ్రంథాలయ సెస్సు వసూలు శాతం పెంపు.. సమన్వయంతో మార్గం
- కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి అవసరమైన అన్ని పుస్తకాలు లైబ్రరీల్లోనే
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

# ప్రతి నిర్ణయమూ రైతు కోసమే



- రైతు దిశగా ఐటీ ఆలోచనలు
- ప్రతి నెలా ఎమ్మెల్యేలు పొలాలను సందర్శించాలి
- మారుతున్న ఆహార అలవాట్లకు సరిపోయే పంటలు
- మైక్రో, డ్రిప్ ఇరిగేషన్‌తో నీటి ఆదా
- రసాయన వినియోగంపై జాగ్రత్త
- ఆక్వా రంగానికి మద్దతు: రూ.1000 కోట్లు
- వ్యవసాయ, ఉద్యాన రంగాలపై సభలో సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- అసెంబ్లీలో వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రసంగం

**అమరావతి, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం):** "ఐటీ గురించే మాట్లాడుతానని అనుకుంటారు. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. నేను చేసిన పనులన్నీ రైతులకు ఉపకరించేవే. నీరు-చెట్టు, రిజర్వాయర్లు, చెక్ డ్యాములు, కాలువలు ఇలా ప్రతీ అంశాన్నీ వ్యవసాయ రంగానికి అనుకూలమైన ఆలోచనలే చేశా. సాగునీరు, వ్యవసాయ రంగం అభివృద్ధికే నిర్ణయాలు తీసుకున్నాను. రైతు బజార్లు, మొబైల్ రైతు బజార్లలో ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేలా చేస్తాం." అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే వ్యవసాయ శాఖపరంగా తీసుకుంటున్న నిర్ణయాలు.. రైతులకు లబ్ది చేకూర్చిన అంశాలను చెప్పడంతో పాటు.. భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నామనే విషయాలను ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." ప్రతి నిర్ణయమూ రైతు కోసమే తీసుకుంటున్నానని, వ్యవసాయాన్ని లాభదాయకం చేసే అంశం మీదే ప్రతి నిమిషం ఆలోచిస్తున్నానని స్పష్టం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడే ఆర్థిక వ్యవస్థ మనది. అందుకే ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని నిర్ణయించాం. ప్రతి పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నాం. అందుకే రకరకాల పంటలను ప్రోత్సహిస్తున్నాం. ఆక్వాను ప్రోత్సహిస్తున్నాం. వ్యవసాయాన్ని ఓ పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తున్నాం. వ్యవసాయం లాభసాటిగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాం.. ఏ పంట వేస్తే గిట్టుబాటు ఉంటుందో చూసి ఆ పంటలు వేసేలా ప్రోత్సహిస్తాం." అని సీఎం చెప్పారు.

## ప్రజా ప్రతినిధుల పొలం బాట

"ప్రతీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నెలకు ఒక్క రోజు పొలం దగ్గరకు వెళ్లి రైతులతో మాట్లాడాలి. అక్టోబరు నుంచి ప్రతీ నెలా రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కారం చేస్తాం. ఈ మేరకు కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి... ప్రభుత్వం రైతుల గురించి ఎలాంటి ఆలోచన చేస్తోంది... వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని వివరించాలి. ప్రతీ ప్రజా ప్రతినిధి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నాం. పురుగు మందులు, ఎరువుల వాడకంలో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. తెగుళ్లను గుర్తించి నివారణ చర్యల కోసం డ్రోన్లను వాడొచ్చు. అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల ఆక్వాలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. రైతులకు సంపద రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తగ్గించడానికి టెక్నాలజీతో రైతును ఆదుకుంటాం." అని సీఎం స్పష్టం చేశారు.

## యూరియాపై విమర్శలు చేసే వారు తీసుకునేది సర్టిఫికేషన్ ఆహారమే

"రైతులకు వాస్తవాలు చెప్పి పురుగుమందులు, ఎరువులు వాడుతుంటే వారికి అవగాహన కల్పించాలి. వరదలు, వర్షాలతో ఎరువు కొట్టుకుపోవటం వల్ల బూస్టర్ డోస్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.16 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది అదనంగా పంట వేశారు. 25 శాతం మేర యూరియా ఎక్కువ వినియోగించారు. దాణా పెంచడానికి కూడా యూరియాను వినియోగించుకున్నారు. ఖరీఫ్ సీజన్ కు 16.70 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా అలాట్మెంట్ వచ్చింది. ప్రస్తుతం 5.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలో అందుబాటులో ఉంది. యూరియా ఎక్కువ వినియోగించటం వల్ల పాలు కూడా కలుషితం అవుతున్నాయి. యూకలిప్టస్, పసుపు లాంటి పంటలకు కూడా యూరియా వాడేస్తున్నారు. రాష్ట్రంలో హెక్టారుకు సగటున 255 కేజీల మేర యూరియా వినియోగం జరుగుతోంది. తద్వారా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భూసారం కూడా దెబ్బతింటోంది. ప్రజారోగ్యంతో పాటు పంట ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతోంది. కొత్త తెగుళ్లతో పంటలు దెబ్బతింటున్నాయి. రసాయనాలు, యూరియా అధిక వినియోగంపై రైతుల్ని చైతన్యపర్చాల్సి ఉంది. ఫెర్టిలైజర్ల వినియోగం వల్ల మార్కెట్ ఉండదు. పీఎం ప్రణామ్ కింద రసాయన ఎరువుల వినియోగం తగ్గించిన రైతులకు రూ.800 సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాకే బదిలీ చేస్తాం. టెస్టింగ్ అండ్ ట్రేసింగ్ వల్ల రైతులు నష్టపోకూడదు. బాధ్యతలేని నాయకులు ఎరువులు ఇవ్వలేదని వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సర్టిఫికేషన్ ఇచ్చిన ఆహారాన్నే తీసుకుంటున్న ఆ నేతలు రైతులను మోసగిస్తున్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న రైతు ప్రభుత్వం కూటమిది. రైతులు ఉత్పత్తి చేసే పంటలపై శ్రద్ధపెట్టాలి, సేంద్రీయ ఎరువులు ఉపయోగించి, రసాయన పురుగు మందులు తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండిద్దాం." అని చంద్రబాబు చెప్పారు.

## నీటి సౌలభ్యాన్ని పెంచాం... సాగు విస్తీర్ణం పెరిగింది


"సమర్ధ నీటి నిర్వహణ కారణంగా అన్ని రిజర్వాయర్లల్లో నీటితో కళకళలాడుతున్నాయి. నెల్లూరులో ఎప్పుడూ ఒక పంటే వేస్తారు. ఈసారి అక్కడ రెండు పంటలు వేశారు. రైతులకు సమృద్ధిగా నీరు అందుతుండడంతో పంటలు విరివిగా వేస్తున్నారు. అదే దిశలో మేమూ రైతు సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం కింద రూ.20 వేలు రైతుల ఖాతాలో వేస్తున్నాం. తొలి విడతగా రూ.7 వేల చొప్పున మొత్తంగా రూ.3173 కోట్లు రైతుల ఖాతాలో వేశాం. ఉల్లి ధరలు పడిపోతే హెక్టారుకు రూ.50 వేల నష్ట పరిహారం ప్రకటించాం. ఈ స్థాయిలో ఉల్లి పంటకు నష్టపరిహారం గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. అలాగే టమాటో ధర పడిపోయినా... ప్రభుత్వం 1267 మెట్రిక్ టన్నుల టమాటాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. మామిడికి రూ.194 కోట్ల మేర అదనంగా చెల్లింపులు చేసి రైతును ఆదుకున్నాం. మిర్చి, కోకో, పత్తి, పొగాకు రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నాం. ప్రకృతి సేద్యాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా ప్రతీ ఎకరాకూ నీటిని ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాం. అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణకు ఎక్కువ ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. కిసాన్ డ్రోన్స్ ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నాం. రుతుపవనాల కారణంగా ఈసారి చాలా చోట్ల భారీ వర్షాలు కురిశాయి. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. అనంతపురంలో అమలు చేసిన మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ ను నమూనాగా తీసుకుని ప్రధాని మోదీ గుజరాత్‌లో అమలు చేశారు. అందుకే దేశంలో ఈ రెండు రాష్ట్రాలు మైక్రో ఇరిగేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్నాయి. 90 శాతం సబ్సీడిని మైక్రో ఇరిగేషన్ వినియోగించే రైతులకు అందిస్తున్నాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా లక్ష హెక్టార్లకు 15 టీఎంసీల నీరు ఆదా అవుతుంది. ఏడేళ్లలో 105 టీఎంసీల నీరు ఆదా అయినట్టే. అలాగే రూ 434 కోట్ల విలువైన 10,871 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే 364 లక్షల పని దినాలు కూడా ఆదా చేసుకున్నట్టే. దీని విలువే రూ.1820 కోట్ల మేర ఉంటుంది. 35 వేల టన్నుల యూరియా కూడా రైతులకు ఆదా అవుతుంది. మొత్తంగా రూ.8 వేల కోట్ల అదనపు ఆదాయాన్ని రైతులు సాధించినట్టే. ఉద్యాన రంగానికి సంబంధించి క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ పైనా ప్రధానంగా దృష్టి పెట్టాం. ఈ రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా గరిష్టంగా ఆదాయం సాధించే అవకాశం ఉంది." అని చంద్రబాబు వివరించారు.

## మెరైన్ ఎకానమీపై శ్రద్ధ పెడతాం


"ఆక్వా కల్చర్ తో పాటు వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ ఏపీ నెంబర్ వన్ గా మారే పరిస్థితి తీసుకువస్తాం. ట్రంప్ దెబ్బకు ష్రింప్ విలవిల లాడుతోంది. రూ.21 వేల కోట్ల ఆక్వా ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. టారిఫ్ పెరిగిపోవటం వల్ల ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తున్నాం. రిజిస్ట్రేషన్లు చేసుకుంటే... జోన్లకు అతీతంగా అక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ను అందిస్తున్నాం. రూ. 1000 కోట్ల భారం పడినా ఆక్వా రైతును అదుకునేలా చర్యలు చేపట్టాం. ఆక్వా ఫీడ్ కూడా కేజీకి రూ.9 చొప్పున ధర తగ్గించేలా కంపెనీలతో మాట్లాడాం. ఆక్వాకు కొత్త మార్కెట్లను అన్వేషించేలా కేంద్రంతో సంప్రదింపులు జరిపాం. ప్రత్యామ్నాయంగా దేశీయంగా వినియోగాన్ని పెంచేలా చూస్తాం. మెరైన్ ఎకానమీని పెంపొందించడంలో భాగంగా సీవీడ్ కల్చర్ పై కూడా దృష్టి పెడుతున్నాం. ఈ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. సీవీడ్ ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించే అవకాశం ఉంటుంది." అని సీఎం చెప్పారు.

## రాష్ట్రానికి అతి పెద్ద ఆదాయ వనరు వ్యవసాయ రంగమే

"రాష్ట్రంలో 35 శాతం జీఎస్డీపీ వ్యవసాయ ఆధారితంగానే వస్తోంది. వ్యవసాయ రంగం ద్వారా రూ. 5.17 లక్షల కోట్లు, పారిశ్రామిక రంగం ద్వారా రూ. 3.40 లక్షల కోట్లు, సేవల రంగం ద్వారా రూ. 6.12 లక్షల కోట్ల గ్రాస్ వాల్యూ ఎడిషన్ వస్తోంది. ఒక్క పశు సంవర్ధక రంగం నుంచే రూ.1.95 లక్షల కోట్ల జీవీఏ వస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవల రంగం నుంచి రూ. 17.12 లక్షల కోట్ల జీవీఎను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రంగాల్లో 17.11 శాతం వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారుతున్నాయి. దీనికి అనుగుణంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో లైవ్ స్టాక్ ద్వారా 19 లక్షల మందికి నేరుగా జీవనోపాధి కలుగుతుంది. భవిష్యత్తులో అతిపెద్ద ఆర్థిక లావాదేవీలకు ఆస్కారం ఉన్న రంగంగా లైవ్ స్టాక్ ఉంటుంది. ఉద్యాన రంగం రాష్ట్రంలో రెండో గేమ్ చేంజర్ గా మారుతుంది. 18.57లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు పండిస్తున్నాం. కూరగాయలు, పండ్లు, మసాలా దినుసులు తదితరాలను పెద్ద ఎత్తున పండించుకునే అవకాశం ఉంది. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని సమకూర్చే రంగాలుగా మారతాయి. 2029 నాటికి రాష్ట్రంలో ఉద్యాన పంటలను 25 లక్షల హెక్టార్లకు పెంచుతాం. సమీప భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ దేశానికి హార్టికల్చర్ హబ్ గా మారుతుంది." అని ముఖ్యమంత్రి వివరించారు.




| S. No. | Crops | 2024-25 Area (in Lakh Ha.) | 2024-25 Production (in Lakh MT's.) | 2024-25 GVA at Current Prices (Rs. in Cr) | 2025-26 (Targeted) Area (in Lakh Ha.) | 2025-26 (Targeted) Production (in Lakh MT's.) | 2025-26 (Targeted) GVA at Current Prices (Rs. in Cr) |
|---|---|---|---|---|---|---|---|
| 1 | Fruits | 8.07 | 213.05 | 63,431 | 9.11 | 247.09 | 74,128 |
| 2 | Spices | 2.86 | 18.16 | 35,200 | 3.36 | 21.26 | 40,918 |
| 3 | Vegetables | 2.25 | 104.40 | 22,074 | 2.56 | 119.55 | 25,195 |
| 4 | Plantation | 4.87 | 59.67 | 12,886 | 5.50 | 67.97 | 14,650 |
| 5 | Flowers | 0.51 | 10.88 | 19,360 | 0.59 | 12.48 | 22,531 |
| | Total | 18.56 | 406.17 | 1,52,950 | 21.13 | 468.36 | 1,77,422 |




| SECTOR | Target 2025-26 GVA (in Cr) | Target 2025-26 Growth Rate (%) | Achievement in Q1 GVA (in Cr) | Achievement in Q1 Growth Rate (%) | GVA to be achieved in Q2, Q3, Q4 (in Cr) |
|---|---|---|---|---|---|
| Agriculture & Allied | 6,02,728 | 16.47% | 81,496 | 9.60% | 5,21,232 |
| Industry | 3,99,358 | 17.32% | 92,843 | 11.91% | 3,06,515 |
| Service | 7,10,714 | 16.12% | 1,57,321 | 10.70% | 5,53,393 |
| Total | 17,12,800 | 17.11% | 3,31,660 | 10.76% | 13,81,140 |

డిజిటల్ పాలన..

# ప్రజల జేబులో ప్రభుత్వం




- ❑ వాట్సప్ గవర్నెన్స్‌తో 751 సేవలు ఒక మెసేజ్ పౌరసేవలు
- ❑ సాంకేతికతతో వేగవంతమైన, పారదర్శక పాలన
- ❑ సంజీవని ప్రాజెక్ట్.. హెల్త్ డేటాలో డిజిటల్ విప్లవం
- ❑ క్వాంటం వ్యాలీ, సెమీకండక్టర్లు.. టెక్ మేకింగ్ టర్నింగ్ పాయింట్
- ❑ డిజిటల్ మార్గంలో యువతకు ఉద్యోగావకాశాల వర్షం
- ❑ విశాఖలో జరిగిన 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో సీఎం చంద్రబాబు





**విశాఖ, సెప్టెంబరు 22(ఎల్లో సింగం):** పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్స్ సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్ధంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్స్ అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు.

**సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశం**

ఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్‌గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఇప్పుడు కొన్ని యాప్ ల ద్వారా వచ్చే ఆర్ధిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీలో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమ పైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించటంపై ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఆర్ధిక మేలు

- **తగ్గిన పన్నుల వల్ల ఉత్సవాలు మరింత సంతోషకరం**
- **చిన్న, మధ్యతరగతి వ్యాపారులకు పెద్ద లాభాలు**
- **ప్రజల కోసం సమగ్ర అవగాహనా కార్యక్రమాలు**
- **పేదలు, మధ్యతరగతికి సంక్షేమ సంకేతాలు**
- **భవిష్యత్ తరాల అభివృద్ధికి జీఎస్టీ కీలకం**
- **సులభమైన వ్యాపార వాతావరణానికి మద్దతు**
- **మేక్ ఇన్ ఇండియా లో భారతీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం**
- **దసరా-దీపావళి పండుగల్లో తగ్గిన ధరల సంతోషం**
- **ప్రజా భాగస్వామ్యంతో సాగుతున్న జీఎస్టీ ప్రచారం**
- **65 వేలకు పైగా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు**
- **జీఎస్టీ సంస్కరణల ప్రచారంపై సభలో సీఎం చంద్రబాబు ప్రకటన**

**అమరావతి, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం):** సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో... సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున లాభం జరుగుతుందని సీఎం వివరించారు. సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. సోమవారం జరిగిన మూడో రోజు అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీఎస్టీ సంస్కరణలపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రచార కార్యక్రమాలపై శాసనసభలో ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "జీఎస్టీ 2.0 ఫలాలు రాష్ట్ర ప్రజలందరికీ అందేలా మంత్రులతో కమిటీ ఏర్పాటు చేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్ , పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయి. నిత్యావసర వస్తువుల్లో 99 శాతం వస్తువులపై సున్నా శాతం పన్ను ఉంది. చిన్న చిన్న వ్యాపారాలకు లబ్ది కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు పెద్ద ఎత్తున జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రయోజనం కలుగుతుంది. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా నెక్స్ జెన్ జీఎస్టీ సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడ తాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు పెద్ద ఎత్తున సహకారం లభిస్తుంది. గ్లోబల్ బ్రాండ్లుగా భారతీయ ఉత్పత్తులు పోటీ పడేందుకు పెద్ద ఎత్తున ఆస్కారం కలుగుతుంది. భారతీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాములైనట్టే. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రతి ఇంటికీ తెలిసేలా ప్రచారం నిర్వహిస్తాం. 65 వేలకు పైగా సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించాం." అని చంద్రబాబు వివరించారు.

***పొదుపు ఓవైపు... అభివృద్ధి మరోవైపు***

"సంస్కరణలతో అభివృద్ధి, సంపద సృష్టి జరిగే అవకాశం ఉంటుంది. నిత్యావసర సరకులు, గృహోపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు, మహిళలు, చిన్నారులు, రవాణా, హోటల్లు ఇలా వేర్వేరు రంగాల్లో పన్నులు తగ్గుతాయి. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా కూడా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించాం. 10 వేల రైతు సేవా కేంద్రాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తాం. రాష్ట్రంలో ప్రతీ పౌరుడికీ వివరాలు తెలిసేలా అన్ని టచ్ పాయింట్లు ఏర్పాటు చేస్తాం. విద్యా సంస్థలు, కళాశాలల్లో వ్యాస రచనా పోటీలు నిర్వహిస్తాం. సోమవారం నుంచి అక్టోబరు 19వ తేదీ వరకు 26 జిల్లాల్లో జీఎస్టీ సంస్కరణలపై ప్రచారం చేస్తాం. అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రత్యేకంగా కార్యక్రమాలు చేపడతాం. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్ధులు ఇలా వేర్వేరు రకాలుగా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించాం. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రచారం, హోర్డింగులు, మాస్ అవుట్ రీచ్ ఇంటర్వ్యూలు, సోషల్ మీడియా ద్వారా సెల్ఫీ కంటెస్ట్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేపడతాం. అలాగే సాండ్ ఆర్ట్ వంటి వాటి ద్వారా విస్తృతంగా ప్రచారం చేపడతాం. అలాగే జీఎస్టీ సంస్కరణలపై సెమినార్లను కూడా నిర్వహిస్తాం. దుకాణాల వద్ద కూడా జీఎస్టీ తర్వాత తగ్గింపు ధరలను కూడా ప్రదర్శించేలా చూస్తాం. జీఎస్టీ 2.0 సంస్కరణలు భవిష్యత్ తరానికి ఉపకరిస్తాయి. స్వర్ణాంధ్ర దిశగా అన్ని వర్గాలనూ నడిపించేలా ఈ సంస్కరణలు ఉన్నాయి. ప్రజలందరికీ దసరా దీపావళి పండుగ శుభాకాంక్షలు. తగ్గిన ధరలతో అందరూ ఆనందంగా ఈ పండుగలు జరుపుకోవాలని కోరుతున్నాను' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఆటోమొబైల్ రంగానికి నూతన ఊతం

- 75 ఏళ్లు పూర్తి చేసుకున్న వరుణ్ గ్రూప్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- 'The Winnarian' బుక్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- ఆటోమొబైల్ రంగ అభివృద్ధి ప్రయాణం
- జీఎస్టీ మార్పులతో రంగం మరింత పెరుగుదల సాధించనున్నదని సీఎం వ్యాఖ్యలు
- కృష్ణా జిల్లా ప్రజల ప్రతిభ.. యువతకు ఉపాధి అవకాశాలు
- వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు



**విజయవాడ, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం:** జీఎస్టీ సంస్కరణలతో ఆటోమొబైల్ రంగం మరింతగా అభివృద్ధి చెందడానికి ఉపకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వరుణ్ గ్రూప్ డైమండ్ జూబ్లీ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. వరుణ్ గ్రూప్ ఏర్పడి 75 ఏళ్ల పూర్తైన సందర్భంగా ఆ సంస్థ అధినేత ప్రభు కిశోర్ జీవిత చరిత్ర 'The Winnarian' ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆటోమొబైల్ రంగం సహా ఏపీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఏపీని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా చేసేలా ప్లాన్ చేస్తున్నాం. ఏపీ నుంచే పెద్ద ఎత్తున ఉత్పత్తులు ఎగుమతి చేసేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నాం.

ఆటోమొబైల్ రంగంలో వరుణ్ గ్రూప్ ఎంతో ప్రగతి సాధించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తెచ్చింది.. ఈ సంస్కరణలు ఆటోమొబైల్ రంగ అభివృద్ధికి తోడ్పడతాయి. కొన్ని సంస్థలు మొదటి జనరేషన్ లో మరికొన్ని రెండో జనరేషన్ లో దెబ్బతిన్నాయి. చాలా తక్కువ సంస్థలే దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగాయన్నారు. అలాంటి వాటిలో ఒకటి వరుణ్ గ్రూప్. నేటి పోటీ ప్రపంచంలో ఒక సంస్థ 75 ఏళ్ల ప్రస్థానమంటే అంత తేలికైన విషయం కాదు. ఆ ఘనత సాధించిన వరుణ్ గ్రూప్ ను అభినందిస్తున్నాను." అని సీఎం అన్నారు.

### కృష్ణా జిల్లా వాసులు తెలివైనవారు

"75 ఏళ్ల క్రితం వరుణ్ గ్రూప్ ఇదే విజయవాడ నుంచి విజయయాత్ర మొదలుపెట్టారు. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఈ ప్రాంతం వాళ్లు అత్యంత తెలివైన వాళ్లు, సమర్థులు. కృష్ణాజిల్లా వాసులు దేశ, విదేశాల్లో వ్యాపార, వాణిజ్య, విద్యా, సినీ రంగాల్లో అద్భుతంగా రాణించారు.

ఇప్పుడు అమరావతి రాజధాని అయింది కాబట్టి విదేశాలు వెళ్లిన ఈ జిల్లావాసులు మళ్లీ వస్తారు. విశాఖ, విజయవాడల్లో అత్యుత్తమ హోటల్ కట్టిన ప్రభుకిషోర్ అమరావతిలో కూడా నోవాటెల్ హోటల్ కు శంకుస్థాపన చేయడం శుభ పరిణామం. వేలాది మంది యువతకు వరుణ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పిస్తున్నారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఈ కార్యక్రమానికి పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి సహా పలువురు పారిశ్రామికవేత్తలు, వరుణ్ గ్రూప్ సిబ్బంది హాజరయ్యారు.

### ప్రభుత్వ పాఠశాలల ఎదుట..

# నో అడ్మిషన్' బోర్డులే నా లక్ష్యం!

- విద్యలో విశ్వాసం.. ప్రభుత్వ పాఠశాలల పునఃపరిశీలన!"
- జీఓ 117 రద్దు.. పేదల విద్యకు కొత్త దిక్సూచి
- వన్ క్లాస్.. వన్ టీచర్ మోడల్‌తో విద్యా విప్లవం
- పాత జీఓల చెర నుండి విద్యార్థులకు విముక్తి!
- ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- పిల్లల చదువుకు మదర్ అక్కౌంట్‌లో రవాణా ఖర్చులు!
- మన బడి.. మన భవిష్యత్తు: బహుళ మార్పుల ప్రణాళిక
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



**అమరావతి, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం):** ప్రభుత్వ పాఠశాలల వెలుపల నో అడ్మిషన్స్ బోర్డ్ పెట్టాలన్నదే నా లక్ష్యం. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా వంద పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డులు పెట్టారు. రాష్ట్రంలోని 42వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇదేవిధమైన పరిస్థితి తీసుకువచ్చేలా పనిచేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. శాసనసభలో గత ప్రభుత్వం విడుదల జిఓ 117పై నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... ప్రాథమిక విద్యకు గొడ్డలిపోటులా పరిణమించిన జిఓ నెం.117, జిఓ నెం. 85లను 13-5-2025న రద్దుచేశాం. వాటి స్థానంలో వన్ క్లాస్ - వన్ టీచర్ ఉండేలా జి.ఓ. నెం.19,20,21 ద్వారా చర్యలు తీసుకున్నాం. గత ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెం.117 కారణంగా 10లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల లెర్నింగ్ అవుట్ కమ్స్ లో రాష్ట్రం వెనుకబడింది. ప్రాథమిక విద్యకు తీవ్రనష్టం కలిగించే 117 జిఓ రద్దుచేయాలని పాదయాత్రలో పలువురు ఉపాధ్యాయులు నన్ను కోరారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్నతాధికారులతో 33 సమావేశాలు ఏర్పాటుచేసి, జిఓ నెం. 117 రద్దుచేసి, ప్రత్యామ్నాయ జిఓలు తెచ్చాం. అందుకు ప్రత్నామ్నాయంగా వన్ క్లాస్ వన్ టీచర్ మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకముందు కేవలం 1398 స్కూళ్లలో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉండగా, మేం వచ్చాక 9620 పాఠశాలలకు పెంచాం. అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు సంబంధించి గతంలో కేవలం 124 మాత్రమే ఉండగా, ప్రజాప్రభుత్వం వచ్చాక 729 పాఠశాలలను అప్ గ్రేడ్ చేశాం.

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను దేశానికే మోడల్ గా ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. మన బడి - మన భవిష్యత్తు కింద ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. పాఠశాలల్లో అవసరమైన అదనపు తరగతి గదులు, మౌలిక వసతులపై ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ఇందుకోసం ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేసి దాతల ద్వారా పారదర్శక విధానంలో ఎస్ఎంసిల పర్యవేక్షణతో వివిధ పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నాం. దాతలు అందజేసే నిధులను బట్టి ఆయా పాఠశాలలకు వారి పేర్లు పెట్టే ప్రతిపాదన కూడా ఉంది. పాఠశాలలకు ఇప్పటికే స్టార్ రేటింగ్ ఏర్పాటుచేశాం. వన్ స్టార్, 2స్టార్ పాఠశాలలను మెరుగ్గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత శాసనసభ్యులపై ఉంది. మౌలిక సదుపాయాలతోపాటు అటెండెన్స్, ఎగ్జామ్స్, పెర్ఫార్మెన్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ పై కూడా శ్రద్ధ పెడుతున్నాం. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, మంచి ఫలితాలు తీసుకురావడానికి కృషిచేస్తున్నాం. విద్యార్థులు చదివే ప్రాథమిక పాఠశాలలు కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉంటే రవాణా ఖర్చు కింద నెలకు రూ.600 చొప్పున 10నెలల పాటు తల్లిదండ్రుల అకౌంట్‌లో జమచేస్తాం. ఈ ఏడాది దాదాపు 70వేల మంది విద్యార్థులకు ఈ రవాణా చార్జీలను అందజేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# రూ.150కోట్లతో అమరావతిలో వరల్డ్ క్లాస్ స్టేట్ లైబ్రరీ

- ❑ 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు.. ప్రతి గ్రామానికి జ్ఞాన ద్వారం
- ❑ 2 ఏళ్లలో సెంట్రల్ లైబ్రరీ పూర్తి లక్ష్యం
- ❑ కొత్త జిల్లాల ప్రాతిపదికన 26 కొత్త జిల్లా గ్రంథాలయాలు
- ❑ డిజిటల్ లైబ్రరీ యాప్.. 100 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి
- ❑ పఠనాసక్తి పెంచేందుకు కమ్యూనిటీ కార్యక్రమాలు, కార్టూనిస్టుల భాగస్వామ్యం
- ❑ 100 కోట్ల దాతవిరాళం.. లైబ్రరీల అభివృద్ధికి కార్పొరేట్ భాగస్వామ్యం
- ❑ గ్రంథాలయ సెస్సు వసూలు శాతం పెంపు.. సమన్వయంతో మార్గం
- ❑ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి అవసరమైన అన్ని పుస్తకాలు లైబ్రరీల్లోనే
- ❑ శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్

**అమరావతి, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం):** అమరావతిలో రూ.150కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో వరల్డ్ క్లాస్ స్టేట్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపడుతున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో లైబ్రరీల అభివృద్ధి, సెస్సు బకాయిలకు సంబంధించి ఎమ్మెల్యేలు మండలి బుద్ద ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, గణబాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని 24నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం.

రాష్ట్రంలో లైబ్రరీలకు సంబంధించి మౌలిక వసతులతోపాటు మ్యాను స్క్రిప్ట్ కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధికి శోభా డెవలపర్స్ అనే సంస్థకు రూ.100 కోట్ల విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చింది.

దాతల సహకారాన్ని కూడా తీసుకుని గ్రంథాలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. విశాఖపట్నంలో రూ.20కోట్లతో మోడల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం. పిల్లల్లో పఠనాసక్తి పెంచే అంశాన్ని సీరియస్‌గా తీసుకొని రాబోయే ఆరునెలల్లో మార్పులు తెచ్చేందుకు నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నాం.

గ్రంథాలయాల్లో కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ఇందుకోసం కార్టూనిస్టులతో కూడా చర్యలు జరిపాం. మంగళగిరి నియోజకవర్గంలో మోడల్ లైబ్రరీ నిర్మాణం చివరిదశలో ఉంది, ఈ లైబ్రరీని అక్టోబర్ నెలలో ప్రారంభిస్తాం.

రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీల నిర్మాణాలను చేపడతాం. ప్రస్తుతం 13 మాత్రమే జిల్లా గ్రంథాలయాలు ఉన్నాయి, కొత్త జిల్లాల ప్రాతిపాదికన 26జిల్లా గ్రంథాలయాలను ఏర్పాటుచేస్తాం. ఇందుకు సంబంధించిన ఫైలు ఆర్థికశాఖలో ఉంది. గ్రంథాలయ సెస్సు బకాయిలకు సంబంధించి 2022-23లో 40శాతం, 2023-24లో 45శాతం, ప్రస్తుతం సంవత్సరం 52శాతం మాత్రమే వసూలయ్యాయి. పంచాయితీరాజ్, మున్సిపల్ శాఖల మంత్రులను సంప్రదించి బకాయిల వసూలుచేసేందుకు చర్యలు తీసుకుంటాం.

గ్రంథాలయాల్లో కాంపిటీటివ్స్ ఎగ్జామ్స్ కు సంబంధించిన అన్నిరకాల పుస్తకాలను అందుబాటులోకి తెస్తాం. సీఎం చంద్రబాబు సూచనలతో డిజిటల్ లైబ్రరీలపై దృష్టి సారించాం. ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌ను వందరోజుల్లో ఆవిష్కరిస్తాం. సభ్యుల సూచనలతో దేశానికే మోడల్ గా గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# రైతుకి న్యాయం.. వ్యవసాయానికి ప్రాణం!

- సాయిల్ హెల్త్ కార్డుల్లో వైసీపీ వైఫల్యం
- సూక్ష్మపోషకాల పంపిణీలో అతి పెద్ద అంతరం
- యూరియా సరఫరాలో సమయోచిత ప్రణాళిక
- ఆయిల్ పామ్ సాగులో చంద్రబాబు విజన్‌పై వైసీపీ ఆటంకాలు
- పశుసంవర్ధక రంగంలో తిరిగి చైతన్యం
- మత్స్యకారులకు ఊరట
- ఆక్వా రైతులకు మద్దతు చర్యలు
- సీ వీడ్ సాగుతో మహిళల ఆర్థిక స్వావలంబనం
- అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై మంత్రి అచ్చెన్నాయుడు సమగ్ర సమీక్ష



**అమరావతి, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం):** రైతుకి న్యాయం.. వ్యవసాయానికి ప్రాణం! అని ధ్వజమెత్తిన కింజరాపు అచ్చెన్నాయుడు, అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై లఘుచర్చలో వైసీపీ హయాంలో రైతన్నలపై జరిగిన అన్యాయాన్ని అక్షరాలుగా వివరించారు. మట్టి నమూనాల నిర్లక్ష్యం నుండి యూరియా కొరతకు, సూక్ష్మ పోషకాల బాకీల నుండి బీమా దగా వరకు – ప్రతి అంశంలో అంకెలతో, ఆధారాలతో వైసీపీ పాలనను నిలదీశారు. "మా ప్రభుత్వం మళ్లీ రైతుకు నమ్మకాన్ని పునరుద్ధరిస్తోంది," అని స్పష్టం చేశారు.

టీడీపీ హయాంలో 2014-19 వరకు 134 లక్షల సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీ చేయగా, 2019-24 మధ్య కాలంలో వైసీపీ పాలనలో కేవలం 4.98 లక్షల కార్డులు మాత్రమే రైతుల చేతికి అందాయని తెలిపారు. ఇది శాస్త్రీయ సాగుకు పెద్ద అడ్డంకిగా మారిందని పేర్కొన్నారు.

టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,404 సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్‌లో ప్రస్తుతం కేవలం 29 మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలినవి సిబ్బంది లేక, పరికరాల కొరత వల్ల ఉపయోగించలేని పరిస్థితిలో ఉన్నాయని వెల్లడించారు. ఈ పరిస్థితుల వల్ల రైతులు మట్టిలో పోషకాల స్థాయిపై స్పష్టత పొందలేకపోతున్నారని, దాని ప్రభావం పంటల దిగుబడిపై కనిపిస్తోందని మంత్రి వివరించారు.

సూక్ష్మపోషకాల పంపిణీ అంశంలోనూ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆయన ఎత్తిచూపారు. టీడీపీ హయాంలో రూ.280.79 కోట్లు వెచ్చించి 25.75 లక్షల మందికి 100% సబ్సిడీతో సూక్ష్మపోషకాలు అందించగా, వైసీపీ పాలనలో కేవలం ఒకే ఏడాది మాత్రమే పరిమితంగా పంపిణీ జరిగిందని అన్నారు. రాబోయే 2025-26 రబీ సీజన్ కోసం ప్రస్తుత ప్రభుత్వం రూ.25 కోట్లు సబ్సిడీ నిధులు ప్రతిపాదించినట్లు తెలిపారు.

యూరియా సరఫరా అంశాన్ని ప్రస్తావిస్తూ, ఖరీఫ్ సీజన్‌లో అవసరమైన 6.22 లక్షల మెట్రిక్ టన్నుల స్థానంలో 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ముందస్తుగా సరఫరా చేయడం ద్వారా రైతులకు ఎలాంటి లోటు లేకుండా చూసినట్లు మంత్రి స్పష్టం చేశారు. అధిక వర్షపాతం, డ్రై స్పెల్స్, మార్కెట్ ప్రభావాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం సరఫరాలో వ్యవస్థబద్ధతను చూపిందని తెలిపారు.

అయిల్ పామ్ సాగులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవడానికి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలే కారణమని మంత్రి గుర్తు చేశారు. ఉచిత మొక్కల పంపిణీ ద్వారా రైతులపై భారం లేకుండా సాగును ప్రోత్సహించినప్పటికీ, వైసీపీ పాలనలో మొక్కలు బ్లాక్ మార్కెట్‌కు వెళ్లడం, రైతులు ఒక్కో మొక్కకు రూ.400-500 చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ రాయితీ పునరుద్ధరించి ఉచిత మొక్కల పంపిణీ చేపట్టిందని పేర్కొన్నారు.

పశు సంవర్ధక రంగంలోనూ టీడీపీ హయాంలో 11.72% పాజిటివ్ వృద్ధి నమోదైతే, వైసీపీ పాలనలో పాల ఉత్పత్తిలో -2.15%, కోడి గుడ్ల ఉత్పత్తిలో -3.83% నెగెటివ్ వృద్ధి నమోదైందని మంత్రి వివరించారు. పశు ఆరోగ్య సేవల విషయంలో మళ్లీ ఏడాదికి నాలుగు సార్లు నట్టల నివారణ మందుల పంపిణీ, రూ.29 కోట్లతో 11 లక్షల పశువులకు వైద్యసేవలు, పశుభీమా పరిహారాన్ని రూ.50,000 వరకు పెంపు వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాదు, 20 వేల గోకులాలు, 15 వేల నీటి తొట్టెల నిర్మాణం కూడా MGNREGS నిధులతో పూర్తయ్యాయని వెల్లడించారు. ఖాళీగా ఉన్న VAS & VA పోస్టుల భర్తీకి చర్యలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

మత్స్యకారుల సంక్షేమం విషయంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. టీడీపీ హయాంలో 28.62% వృద్ధిరేటుతో సాగిన చేపల ఉత్పత్తి, వైసీపీ హయాంలో కేవలం 8.1%కే పరిమితమైందని విమర్శించారు. మత్స్య వేట నిషేధ కాల భృతిని ఒక్క ఏడాదిలోనే రూ.20,000కి పెంచి 1.21 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.243 కోట్లు విడుదల చేశామని తెలిపారు. మోటారు ఫిషింగ్ బోట్లకు HSD డీజిల్‌పై సబ్సిడీగా రూ.50 కోట్లు ఖర్చు చేశామన్నారు.

రాజ్యంలో సముద్రపు నాచు సాగు గేమ్ ఛేంజర్‌గా మారనుందని మంత్రి వెల్లడించారు. నాలుగు ప్రాంతాల్లో మొదలైన ఈ సాగుకు ఇప్పటికే 1,250 మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అక్టోబర్ 2025 నుంచి తీర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సాగు చేపట్టనున్నట్లు చెప్పారు. అంతేకాదు, విదేశీ మార్కెట్లకు ఎగుమతుల అవకాశాల కోసం కేంద్రంతో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ రంగంలో వైసీపీ పాలనలో ఏర్పడిన ఖాళీలను పూరిస్తూ, తిరిగి రైతు, పశుపోషకుడు, మత్స్యకారుని కేంద్రంగా ఉంచుకుని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వ్యవస్థాబద్ధమైన పాలనకు శ్రీకారం చుట్టిందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. "రైతు శాస్త్రీయంగా సాగు చేస్తేనే వ్యవసాయ రంగానికి దీర్ఘకాలిక స్థిరత్వం లభిస్తుంది. మట్టి ఆరోగ్యం నుంచి మార్కెట్ వ్యాపారం వరకు ప్రతి దశలో ప్రభుత్వ మద్దతు రైతుకు నిలిచేలా చూస్తాం" అని స్పష్టంగా చెప్పారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో

# పొలం వదిలి... కలం పట్టిన చిన్నారి

- ❑ చిన్నారి కలను నిజం చేసిన నారా లోకేష్
- ❑ చెప్పిన మాట నిలబెట్టుకున్న మంత్రి
- ❑ చిలకలడోన కేజీబీవీలో కొత్త ప్రాంథన
- ❑ పిల్లల మీద అపారమైన మమకారం
- ❑ ఆంధ్రప్రదేశ్ విద్యా మోడల్‌కు నిలువెత్తు నిదర్శనం
- ❑ మాట తప్పని మంత్రి.. మనసు గల నాయకుడు
- ❑ బడి బయట బాలికకు బడిలో చోటు
- ❑ తల్లిదండ్రులకు కృతజ్ఞత, టీచర్ల నుంచి పుష్ప గుచ్ఛాలు
- ❑ విద్యార్థినిగా జెస్సీ కొత్త ప్రయాణం







**అమరావతి, సెప్టెంబర్ 22(ఎల్లో సింగం):**

*మొన్నటి వరకు పత్తి చేలో కూలీ ఆ పాలబుగ్గల చిన్నారి..*
*నిన్న తనకు చదువుకోవాలని ఉంది అని చెప్పింది..*
*విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ "చిట్టి తల్లీ నిశ్చింతగా చదువుకో" అని భరోసా ఇచ్చారు.*
*24 గంటల్లో చిన్నారి జెస్సీ పొలం వదిలి.. కలం పట్టింది.*
*చిట్టి తల్లి జెస్సీ చిలకలడోన కేజీబీవీలో చేరిపోయింది..*
*ఇది విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతోనే సాధ్యమైంది.*
*పిల్లలు అంటే నారా లోకేష్‌కి పంచప్రాణాలు..*
*వారు చదువుకి దూరమైతే తట్టుకోలేరు..*
*చిన్నారుల స్వచ్ఛమైన చిరునవ్వులు వరం అంటారు.*
*ఎక్కడికెళ్లినా, ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా పిల్లలు కనిపిస్తే, వారిని ఎత్తుకుని, లాలించి, నవ్వించి వారి ఆనందంలో తన ఆనందం చూసుకుంటారు.*
*తన వెంట చిన్నారుల కోసం చాక్లెట్ల బ్యాగు నడిచి వస్తుంది.*
*పాదయాత్రలో ఒక పిల్లాడు పార్టీ జెండా పట్టుకుని కనిపిస్తే.. ఆ జెండా తీసుకొని.. నువ్వు ఉండాల్సింది బడిలో.. అంటూ పంపించిన యువనేత నారా లోకేష్..*
*ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ లక్ష్యంతో విద్యాలయాలను రాజకీయాలకు దూరంగా ఉంచిన విద్యాశాఖ మంత్రి.. బడిలో ఉండాల్సిన బాలిక పత్తి చేలో కూలి పనులు చేస్తుంటే తట్టుకోగలరా?*
*నాకు చదువుకోవాలని ఉంది సార్ అని చిట్టితల్లి అడిగితే.. విద్యా మంత్రి క్షణమైనా ఆగుతారా?*

మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబమైన మీనిగ కుమార్, సంతోషమ్మలకు ముగ్గురు సంతానం. పెద్ద కొడుకు ప్రభాస్ ఏడో తరగతి నందవరం ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్నాడు. మూడో కుమార్తె మను గ్రామంలోనే ప్రభుత్వం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. రెండో కుమార్తె జెస్సీ ఊర్లో ఐదవ తరగతి పూర్తి చేసింది. సమీప కేజీబీవీలో సీట్లు ఫుల్ అయ్యాయి. దీంతో తల్లిదండ్రులు తమతో పాటు జెస్సీని తెలంగాణ రాష్ట్రంలో పత్తి పనులకు తీసుకెళ్లారు. ఇటీవల స్వగ్రామానికి వచ్చిన జెస్సీ తనకు సీటు వస్తే చదువుకోవాలని ఉంది అని మీడియా ప్రతినిధితో చెప్పింది. ఆ కథనం చూసి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చలించి పోయారు. "చిట్టితల్లి నిశ్చింతగా చదువుకో" అని భరోసా ఇచ్చారు. హామీ ఇచ్చిన 24 గంటల్లో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష, కేజీబీవీ అధికారులు, డీఈఓ శామ్యూల్ పాల్, ఎంఈవో 2 రాగన్న జెస్సీని చిలకల డోన కేజీబీవీ ఆరో తరగతిలో చేర్పించారు. పత్తి చేలో నుంచి పాఠాలు చెప్పే బడిలో చేరిన జెస్సీ ఆనందానికి అవధులు లేవు. చిన్నారి తల్లిదండ్రులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బడి బయట బాలిక బడిలో చేరిన సందర్భంగా విద్యాశాఖ అధికారులు, టీచర్లు చిన్నారి జెస్సీకి పుష్ప గుచ్ఛాలు ఇచ్చి కస్తూర్బా గాంధీ విద్యాలయంలోకి స్వాగతించారు.

# జిఎస్టి 2.0 తో పేద, మధ్య తరగతి ప్రజలకు పండుగ

- జీఎస్టీ సంస్కరణల నేపథ్యంలో నెల్లూరు నగరంలో అవగాహన కార్యక్రమం
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో ప్రజలకు, చిరు వ్యాపారస్తులకు, దుకాణదారులకు అవగాహన కల్పించిన టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి
- పండగపూట.. పసందైన మాట
- జిఎస్టి 2.0 తో హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం






కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని నెల్లూరు జిల్లా టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నేటి నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీఎస్టీ 2.0 నేపథ్యంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాలతో కేతంరెడ్డి వినోద్ రెడ్డి నగరంలోని ములుమూడి బస్టాండ్ సెంటర్లో స్థానిక ప్రజలకు, చిరు వ్యాపారులకు,దుకాణదారులకుఅవగాహన కల్పించారు. జిఎస్టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతి దుకాణానికి తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నేటి నుంచి దేశవ్యాప్తంగా జిఎస్టి బచత్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. నవరాత్రుల ప్రారంభం రోజు నుంచే జిఎస్టి సంస్కరణలు అమల్లోకి తేవడం ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. గతంలో ఉన్న పన్ను విధానం సంక్లిష్టంగా ఉండేదని, ఆ చిక్కుముడులను తొలగిస్తూ 2017 లో నాటి ఎన్డీఏ ప్రభుత్వం జిఎస్టి అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. తిరిగి 2025లో జీఎస్టీ లో సంస్కరణ చేస్తూ నాలుగు స్లాబులను రెండు స్లాబ్ లకు తగ్గించి సామాన్య, పేద ప్రజలకు ఎంతో ఊరట కలిగించారన్నారు. ప్రతి ఇంటికి జీఎస్టీ ప్రతిఫలాలు అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, సీఎం చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, ఎంపీ రెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ జీఎస్టీ సంస్కరణల అమలుకు సంపూర్ణ మద్దతు తెలియజేసిన కూటమి ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. సామాన్య ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నిత్యావసర సరుకులలో 47% వస్తువులను జీఎస్టీ నుంచి మినహాయించడం గొప్ప విషయం అన్నారు. నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో నిత్యం ప్రజలు ఉపయోగించే సబ్బు, షాంపూలు, బ్రష్, పేస్ట్, చీపురు, పప్పు, ఉప్పు, పెన్నులు, పెన్సిల్లు వంటి నిత్యావసరాలపై పన్ను మినహాయింపుతో ప్రతి కుటుంబానికి నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు పొదుపు అవుతుందని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు కూడా దీని అర్థం చేసుకొని ఎన్డీఏ ఆధ్వర్యంలో తమకు జరిగే మేలును వివరించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఇంటి నిర్మాణానికి ఇటుక ఇటుక పేర్చినట్లు దేశ ఆర్థిక రంగ బలోపేతానికి సంస్కరణలు అమలు చేస్తున్న నిజమైన నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ అని చెప్పారు. గతంలో 2 లక్షలు ఆదాయం ఉన్నా ఆదాయపన్ను విధించే వారని, కానీ నేడు సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నా ఇన్కమ్ టాక్స్ లేదన్నారు. సీఎం చంద్రబాబు గారి పాలనలో రాష్ట్రం పురోగమిస్తోందని, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సారథ్యంలో నెల్లూరు జిల్లా అభివృద్ధిలో ముందుకెళు తుందన్నారు. ఎంపీ సహకారంతో ఇప్పటికే జిల్లాలో పలు ప్రాజెక్టులకు నిధులు సమకూరాలని మరిన్ని ప్రాజెక్టులు తెచ్చేందుకు ఎంపి వేమిరెడ్డి కృషి చేస్తున్నారన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా సేవ చేస్తూ వందలాది మందికి ట్రై సైకిల్స్ అందించారని, త్వరలోనే విపిఆర్ నేత్ర ద్వారా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా కూటమి ప్రభుత్వానికి తమ మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దు సుబ్బారెడ్డి, ఎల్ సి రమణారెడ్డి, సాయి కృష్ణారెడ్డి, కనకేశ్వరరావు, జాన్ డేవిడ్, ఉడాలి సూర్యనారాయణ, వినయ్, కుక్క ప్రభాకర్, సుభాని, సియోన్, మహిళా నాయకులు శిరీష రెడ్డి, జాన్సీ, భార్గవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు అందించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

### శారదా పరిశ్రమ సీఎస్ఆర్ నిధులలో భాగంగా ప్రతి కుటుంబానికి రూ.5000/- చొప్పున ఐదు కుటుంబాలకు 25,000/-ఆర్థిక సహాయం



శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి

లక్కవరపుకోట:- ఈరోజు అనగా సోమవారం లక్కవరపుకోట మండలం మార్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ కారణంగా 5 ఇళ్ళులు దగ్ధమయ్యాయి... అందులో భాగంగా సీఎస్ఆర్ నిధులతో ఈరోజు వారికి ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి గారు ప్రతి కుటుంబానికి రూ.5000/- మరియు 25 కేజీల రైస్ బ్యాగ్, రగ్గులు, వంట సామాన్లు ఇతరితర నిత్యావసర సామాన్లు అగ్ని ప్రమాద బాధితులకు అందించడం జరిగింది. అన్ని విధాల మీ అందరికి అండగా ఉంటానని భరోసానివ్వడమైనది...ఈ సంఘటను ఎమ్మెల్యే గారు శారద యాజమాన్యం దృష్టికి తీసుకురాగానే తమ వంతు సహాయం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, సర్పంచ్ గోగాడ సత్యం, రామారావు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మర్డర్ కేసుల్లోని నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

### కోర్టు డ్యూటీ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అశ్వరావుపేట,మణుగూరు మరియు కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మర్డర్ కేసుల్లోని నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు మరియు కోర్టు డ్యూటీ అధికారులను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా లోక్ అదాలత్ ద్వారా అత్యధికంగా కేసుల పరిష్కారంలో ప్రతిభ కనబరిచిన చుంచుపల్లి మరియు సుజాత నగర్ కోర్టు డ్యూటీ అధికారులను కూడా ఈ సందర్భంగా అభినందించారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ లావణ్య,విశ్వశాంతి,రాజారావు ను,మణుగూరు కోర్టు డ్యూటీ అధికారి అశోక్,కొత్తగూడెం 3టౌన్ కోర్ట్ డ్యూటీ అధికారి హేమీలాల్ మరియు అశ్వారావుపేట కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ నాగేశ్వరరావు లను మర్డర్ కేసుల్లోని నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసినందులకు గాను మరియు సుజాతనగర్ కోర్ట్ డ్యూటీ అధికారిపిఎస్ మోహన్,కొత్తగూడెం 3టౌన్ పిఎస్ జె.ఎఫ్.సి.ఎం. కోర్ట్ డ్యూటీ అధికారి శోభన్ లను ఇటీవల లోక్ అధాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేసినందుకు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్,కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై రాఘవ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాలత్రిపురసుందరి అవతారంలో దాడితల్లికి పూజలు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

బొబ్బిలి పట్టణంలో బైపాస్ రోడ్ లో వెలసిన శ్రీ దాడితల్లి అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా సోమవారం తెల్లవారు జామున మొదటిరోజున బాల త్రిపుర సుందరి అవతారంలో దాడితల్లికి పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు పిండిప్రోలు మణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. స్త్రీలు పెద్ద సంఖ్య లో పాల్గొని అమ్మవారినీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు..

## పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు రూ. 5 లకే భోజన సదుపాయం...

### జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర్ రెడ్డి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు రూ. 5 లకే భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర్ రెడ్డి పేర్కొ న్నారు. ప్రతీ సోమవారం పిజిఆర్ఎస్ కు ఎంతో మంది అర్జీదారులు వ్యయ ప్రయాసల కోర్చి చాలా దూరం నుంచి వస్తుంటారని అన్నారు. అర్జీదారుల సౌకర్యార్థం ప్రతీ సోమవారం వచ్చే సుమారు 500 మంది అర్జీదారులు ఈ భోజన సదుపాయాన్ని వినియోగించు కునే ఉద్దేశ్యంతో దీన్ని ఏర్పాటు చేశామ న్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ అర్జీదారు డు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి కోరారు..

# గిరిజనుల సంక్షేమం కోసం యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

- నాటి స్వర్గీయ ఎన్టీఆర్ వద్ద నుంచి నేటి చంద్రబాబు వరకు గిరిజన సంక్షేమం కోసం పాటుపడింది తెలుగుదేశం పార్టీయే..
- గిరిజన బిడ్డల కోసం ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయండి.
- ఆంధ్రప్రదేశ్ లో ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపింది సీఎం చంద్రబాబు గారే..
- స్వాతంత్రం వచ్చిన 7 దశాబ్దాల తర్వాత కూడా గిరిజనులలో వెనకపాటుతనం చూస్తుంటే బాధేస్తుంది.
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి.



కోవూరు ఎల్లో సింగం

అడవులు,పర్వతాల్లో ఉన్న గిరిజన తండాలనే కాకుండా మైదాన ప్రాంతాల్లో ఉండే గిరిజన గ్రామాలను కూడా షెడ్యూల్ గ్రామాలుగా గుర్తిస్తే ఇటు రాష్ట్ర అటు కేంద్ర నిధులతో గిరిజన కాలనీలు అభివృధికి నోచుకుంటాయన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. గిరిజనుల వెనకబాటుతనంపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారు గిరిజనులకు యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని గుర్తు చేశారు. అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని ఆరాధ్య దైవంగా అభిమానించే నెల్లూరు జిల్లా యానాదులు తెలుగుదేశం పార్టీకి వీరాభిమానులన్నారు. నాడు అన్న ఎన్టీఆర్ గారి నుంచి నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి వరకు గిరిజనలను ఆదుకున్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గిరిజ కాలనీలు, లంబాడి తండాలు, చెంచు గుడ్యాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యా, వైద్యం అందించడమే కాకుండా గిరి పుత్రులు ఆర్థికంగా ఎదగడం కోసం అనేక ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందాన్నారు. నేటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజుల్లో కూడా గిరిజనులలో దాదాపు 80 శాతానికి పైగా నిరక్షరాస్యులుగా ఉండడం బాధాకర మన్నారు. 2011 లెక్కల ప్రకారం కోవూరు నియోజక వర్గ పరిధిలో కోవూరు నియోజక వర్గ పరిధిలో 138 గిరిజన గ్రామాలుంటే దాదాపు 45 వేల మంది జనాభా ఉన్నారని మైదాన ప్రాంత గిరిజన గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటిస్తే అత్యంత వెనకబడి ఉన్న యానాదుల జీవన ప్రమాణాలు పెంచవచ్చున్నారు. యానాది కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో గిరిజనులకు మెరుగైన, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలుకల్పించడానికి వీలవుతుం దన్నారు. కోవూరు నియోజకవర్గంలో గిరిజన గురుకుల పాఠశాలలు ఉన్నప్పటికీ ప్రత్యేక ఇంటర్మీడియట్ మరియు, డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు.

# సమతుల ఆహరంతోనే సంపూర్ణ ఆరోగ్యం-డాక్టర్ సాయిశ్రీ






వాయల్పాడు ఎల్లో సింగం

సమతుల ఆహారము తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని చింతపర్తి పీ. హెచ్. సి. వైద్యులు డాక్టర్ సాయిశ్రీ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, టి బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. సోమవారం చింతపర్తి ఓయ్. హెచ్. సి. పరిధిలోని చారావాండ్ల పల్లి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం డాక్టర్ సాయిశ్రీ స్థానిక ప్రజాప్రతినిధులు ఈశ్వర్, సురేష్ లతో కలసి లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన అవగాహనా సమావేశం లో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుచు శరీరం లో జీవక్రియలు అన్ని సక్రమంగా జరిగి ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతీ ఒక్కరూ అన్ని పోషక విలువలు కలిగిన ఆహారం సమపాళ్ళలో ఉండే విదంగా తీసుకున్నపుడే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అన్నారు. పోషణ పక్షోత్చావాలలో భాగంగా ఏర్పాటు చేసిన పోషణ ప్రదర్శన శాల లో వివిధ రకాల పోషక విలువలు గల స్థానికంగా లభ్యమయ్యే ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, తరుణధాన్యాలను చూపిస్తూ ఇందులో ఏ, ఏ పోషక విలువలు ఉంటాయో, అవి తినడం వల్ల కలుగు లాభల గురించి మహిళలకు వివరించారు. జీవన శైలి లో మార్పులు పాటించి ప్రతీ రోజు యోగ, నడక, ఎక్కువ నీరు త్రాగడం, ఆకు కూరలు, కాయగూరలు తీసుకోవడం, మసాలాలు తగ్గించి తినడం, ఉప్పు, కారం, నూనె, చక్కర, మైదా వాడకం పరిమితం చేసుకున్నపుడే రక్తపోటు, షుగర్, థైరాయిడ్, గుండె జబ్బులు, పక్షవాతం, క్యాన్సర్, స్తులకాయం వంటివి వీలైనంత వరకు రావని తెలిపారు. అనంతరం గర్భిణీ లకు పౌష్టికాహారం డాక్టర్ సాయిశ్రీ, స్థానిక సి. హెచ్. ఓ సౌజన్య, ఏ. ఎన్. ఎమ్ నిర్మల, రెడ్డెమ్మ లు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పంపిణీ చేశారు. మహిళలు డెంగీ, మలేరియా, అతిసార ప్రబ్లకుండా జాగ్రత్తలు, జీవన శైలి మార్పులు, టి. బి జబ్బు రాకుండా జాగ్రత్తల పై పాటలు వినిపించి అవగాహనా కల్పించారు. కర పత్రాలు పంపిణీ చేశారు. స్వస్థ నారీ ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ సాయిశ్రీ రోగులకు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. అనుమానిత క్యాన్సర్ వారికి సి. హెచ్. ఓ. సౌజన్య స్క్రీనింగ్ చేశారు. గర్భిణీలు వారికి అందించిన సేవలపై స్పందన తెలిపారు. శిశువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు ఈశ్వర్, సురేష్, డాక్టర్ సాయిశ్రీ, సి. హెచ్. ఓ. అరుణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, పర్యవేక్షకులు బహుద్దీన్, భానుబి, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, సి. హెచ్. ఓ లు సౌజన్య, పుషవతి, రెడ్డెమ్మ, ఏ. ఎన్. ఎమ్ లు నిర్మల, భారతమ్మ, రెడ్డెమ్మ, ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

## పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

పాల్వంచ టౌన్ .శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్బంగా మొదటిరోజు సోమవారం పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి ) లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కలిశస్థాపన పూజ, హెూమపూజలు, గోపూజలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుబిపాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి,చింతా నాగరాజు,దారా చిరంజీవి, గంధం నరసింహారావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, సాంబయ్య, డిష్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండ అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి మండలాలలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముందుగా చంద్రుగొండ మండల కేంద్రంలో చింతల వెంకటేశ్వర్లు గారికి అత్యవసర సర్జరీకి రెండు లక్షల 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి చెక్కును అందించారు అనంతరం స్థానికంగా ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ములకలపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానసిక అంగవైకల్య వికలాంగుల కోసం 28 లక్షల 50 వేలతో నూతనంగా నిర్మించే మూడు భవిత భవనాలకు శంకుస్థాపనలు చేశారు అన్నపురెడ్డిపల్లి రైతువేదికలో 18 లక్షల 2 వేల 88 రూపాయలు ములకలపల్లి రైతువేదికలలో 32 లక్షల 3 వేల 712 రూపాయలతో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ వసతిగృహం ములకలపల్లి జూనియర్ కళాశాల ములకలపల్లి కేజీబీవీ పాఠశాలలలో రేనోవేషన్ మరియు రిపేర్ వర్క్ ల నిమిత్తం 40 లక్షలతో చేపట్టబోయే పనులను ప్రారంభించారు ములకలపల్లి మండలం కంపగూడెం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు బతుకమ్మ వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మూడు మండలాల అధ్యక్షుడు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు





# రోడ్ల సమస్యలపై మరొక్కమారు అసెంబ్లీలో గొంతెత్తిన ఎమ్మెల్యే బేబానాయన




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

చిలకపాలెం నుంచి రాజాం, బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి మీదుగా రాయగడ వరకు మంజూరైన రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలని, అదేవిధంగా బొబ్బిలి మార్కెట్లో రోడ్లు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, రోడ్డు విస్తీర్ణం కొరకు నిధులు మంజూరు చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన ప్రభుత్వాన్ని కోరారు.అలాగే, ఇప్పటికే మాకు మంజూరు చేసిన పారాది వంతెన నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ కు వీలైనంత త్వరగా నిధులు విడుదల చేయాలని, తద్వారా వారు పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని తెలిపారు. దానివలన ప్రధాన రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే బేబినాయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కూటమి ప్రభుత్వంలో జిల్లాకు అన్యాయం జరగనివ్వం

- ఆర్డీటీసేవలు యధావిధిగా కొనసాగుతాయి ఎమ్మెల్యే దగ్గుపాటి
- మంత్రి లోకేష్ చొరవపై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఆర్డీటీ విషయంలో ఎలాంటి ఆందోళన వద్దన్న ఎమ్మెల్యే

అనంతపురం ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వంలో అనంతపురం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ విషయంలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడ్డాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడ్డాయన్నారు. ఈ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన విదేశాల నుంచి వచ్చే విరాళాలు ఆగిపోతున్న విషయంపై అంతటా ఆందోళన ఉందన్నారు. దీనిపై తాము ఇప్పటికే మన రాష్ట్ర ఎంపీల ద్వారా అంతటా ఆందోళన ఉందన్నారు. దీనిపై తాము ఇప్పటికే మన రాష్ట్ర ఎంపీల ద్వారా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు హెూం మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డిటీ విషయాన్ని వివరించామన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు. అయితే తాజాగా దీనిపై ప్రజల్లో ఆందోళన దీనిపై ప్రజల్లో ఆందోళన పెరిగిపోతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్వయంగా కేంద్రంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారన్నారు. ఈ సందర్భంలో మంత్రి లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు తాత్కాలిక పరిష్కారం కంటే శాశ్వత పరిష్కారం చూపే విధంగా కేంద్రంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చొరకు అనంతపురం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆర్డిటీ విషయంలో ?ఒక మంచి వార్త వింటారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్టీటీ సంస్థకు గాని, జిల్లా ప్రజలకు గాని ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడూ ఉండబోవని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు...



# ఎన్‌సీఎస్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి...

- సీనియర్ ఉద్యోగులకు పీఎఫ్ ఇతర బకాయిలు చెల్లించాలి
- ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలి
-అసెంబ్లీ లాబీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీ పురం నియోజకవర్గంలో గల సీతాన గరం మండలం లచ్చయ్యపేట ఎన్ సీఎ స్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పార్వ తీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో చెరకు రైతుల సమస్యల పై ఎమ్మెల్యే విజయ్ చంద్ర అసెంబ్లీ లాబీలో ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నియోజకవర్గంతో పాటు బొబ్బిలి నియోజకవర్గం రైతులు అధికంగా చెరకు పండించే వాళ్ళని, ఈ పంట వాణిజ్య పంటగా రైతులు భావించే వారని అన్నారు. ఈ ప్రాంతాలకు చెందిన చెరకు రైతులంతా ఒకప్పుడు నిజాం షుగర్ ఫ్యాక్టరీగా పేరుందిన ఎన్సీఎస్ షుగర్ ఫ్యాక్టరీకి సుమారుగా రెండు లక్షల టన్నుల చెరుకు ఉత్పత్తి అయ్యేదన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్ సీఎస్ సుగర్ ఫ్యాక్టరీ మూసివేయడం జరిగింది, ఇది చాలా బాధాకరమైన విషయమని అ న్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఎన్ సిఎస్ షుగర్ ఫ్యాక్టరీ లో పనిచేసిన సీని యర్ ఉద్యోగులకు పీఎఫ్ గాని, గ్రాడ్యు టీ ఇతర బకాయిలు చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. ఈ ఫ్యాక్టరీలో పనిచేసిన పీఎఫ్ హెూల్డర్స్, సీనియర్ ఉద్యోగులు ఎవరైతే ఉన్నారో వాళ్లలో ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నారని, వాళ్ళ కుటుంబాలకు ఈ బెనిఫిట్స్ రావ డంలేదని, దీంతో వాళ్ళ కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు రైతులు, ఫ్యాక్టరీ ఉద్యో గులు ఇబ్బందులు పడకుండా ఉండా లంటే ఫ్యాక్టరీని తిరిగి పునః ప్రారంభిం చాలని కోరారు.ఫ్యాక్టరీ మూతపడడా నికి గల కారణాలు తెలుసుకోవడానికి ప్రత్యేక కమిటీని వేయించాలని, చెరకు రైతుల, ఫ్యాక్టరీ ఉద్యోగుల కుటుంబాల ను ఆదుకోవడానికి చర్యలు తీసుకోవా లని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. ఈ సమస్యలపై సంబంధిత శాఖ మంత్రి కి విన్నవించడం జరిగిందని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశం వేదిక గా స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రికి, అలాగే సంబంధిత కార్మిక శాఖ అధికా రులకు వేడుకున్నది ఒక్కటే అది మా పార్వతీపురం నియోజకవర్గ ప్రాంతంలో ఉన్న ఎన్ సీఎస్



షుగర్ ఫ్యాక్టరీ తెరవ డానికి, అందులో పని చేసిన సీనియర్ ఉద్యోగులకు పీఎఫ్ గ్రాడ్యుటీ మంజూ రు, ఉద్యోగులను కొనసాగించడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ కోసం సంబంధిత మంత్రి, కార్మిక శాఖ అధికారులు వచ్చి పరిశీలించాలని ఎమ్మెల్యే బోనెల విజ య్ చంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు..

# దసరా సెలవులు పాటించని ప్రైవేట్ పాఠశాలలు

- టీచర్లకు అడ్మిషన్ల టార్గెట్...?
- లేదంటే ఉద్యోగం తీసేస్తామంటూ వేధింపులు
- నిద్ర అవస్థలలో విద్యాశాఖ అధికారులు
- సామాజిక సేవకులు కర్నేబాబురావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

మణుగూరు టౌన్.రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ప్రకటించినా, మండలంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను ఉల్లంఘిస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయని, దసరా సెలవులు పాటించకుండా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు టీచర్లకు అడ్మిషన్ల టార్గెట్ విధించి వారిని సెలవులకు దూరం చేస్తూ వేదిస్తున్నాయని,సామాజిక సేవకులు కర్నే బాబురావు ఆరోపించారు. సో మవారం ఆయన మాట్లాడుతూ,డిగ్రీ, బీఎడ్, డీఎడ్ చేసి ప్రభుత్వ ఉద్యోగాలు రాక గత్యంతరం లేక కుటుంబ పోషణకోసం ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్నారని, వారికి ప్రభుత్వం మంజూరు చేసిన సెలవులు కూడా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు ఇవ్వకుండా విధిస్తున్నాయన్నారు. ఓ కార్పొరేట్ పాఠశాలలో దసరా సెలవులు లేవని, పాఠశాలలకు పిలిపించి అడ్మిషన్ల టార్గెట్ విధించారన్నారని పేర్కొన్నారు. అడ్మిషన్లు చేస్తేనే వచ్చే విద్యా సంవత్సరం పని చేస్తారని లేదంటే వేరే పని చూసుకోవచ్చని స్పష్టం చేయడం తో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతున్నారన్నారు. తమపాఠశాలకు అనుబంధంగా పనిచేసే కళాశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను వేడుకుంటున్నారని, టీచర్లకు సంవత్సరంలో పదినెలల జీతం మాత్రమే చెల్లిస్తున్న యాజమాన్యాలు పని మాత్రం 12 నెలలు చేయించుకుంటున్నారని, వారి వెట్టి చాకిరి మండల విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.దసరా సెలవులు లేవని, పాఠశాలలకు పిలిపించి అడ్మిషన్ల టార్గెట్ విధించారన్నారని పేర్కొన్నారు. అడ్మిషన్లు చేస్తేనే వచ్చే విద్యా సంవత్సరం పని చేస్తారని లేదంటే వేరే పని చూసుకోవచ్చని స్పష్టం చేయడం తో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతున్నారన్నారు. తమపాఠశాలకు అనుబంధంగా పనిచేసే కళాశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను వేడుకుంటున్నారని, టీచర్లకు సంవత్సరంలో పదినెలల జీతం మాత్రమే చెల్లిస్తున్న యాజమాన్యాలు పని మాత్రం 12 నెలలు చేయించుకుంటున్నారని, వారి వెట్టి



చాకిరి మండల విద్యాశాఖ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.
ఉదయం నుంచి రాత్రి వరకు టీచర్లు తెల్లారేసరికి క్యాంపెయినింగ్ పేరుతో రోడ్డు ఎక్కుతున్నారని, అడ్మిషన్లు చేయకపోతే కాస్తోకూస్తో వచ్చే జీతం ఈ ఉద్యోగం ఊడిపోతుందని భయంతో ఉపాధ్యాయులు మార్కెటుంగా ఏజెంట్ అవతారమెత్తి కాళ్లరిగేలా తిరుగుతున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, టీచర్లకు దసరా సెలవులు ఇప్పించాలని,లేదంటే విద్యాశాఖ మంత్రికి, విద్యాశాఖ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ.,

### జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరెడ్డి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-



అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా నిరుద్యో గ ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓసీ యువతకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇచ్చేందు కు అభ్యర్థుల నుంచి ఈ నెల 24 నుంచి అక్టోబరు 6 వరకు దరఖాస్తులు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకరరె డ్డి తెలిపారు. తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలుగా శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారని సోమవా రం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. తిరుపతి, విశాఖపట్నం కేంద్రాలుగా శిక్షణ ఉంటుందని, శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారని సోమవా రం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఐబీపీఎస్, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తారని సోమవా రం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఐబీపీఎస్, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వీరికి ఆయా జిల్లా కేంద్రాల్లో అక్టోబరు 12న స్క్రీనింగ్ టెస్ట్ ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలకు 99496 86306 నెంబరులో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

# కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు

## ఈ సంవత్సరం 2025 నందు బతుకమ్మ పండుగ నిర్వహణ మరియు ఫ్యామిలీ డే నిర్వహణపై సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్.3 ఇంక్లైన్ క్లబ్ నందు కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 2025 నందు బతుకమ్మ పండుగ నిర్వహణ మరియు ఫ్యామిలీ డే నిర్వహణపై సమీక్ష సమావేశమును సేవ సెక్రెటరీ మరియు సేవా సభ్యులతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు జి. మధుర వాణి పాల్గొనడం జరిగింది.కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలు గారు మాట్లాడుతూ.. సింగరేణి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నిర్వహిస్తున్న ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ ఆటపట వేడుకలు ప్రగతి వనం రుద్రంపూర్ నందు జరుపుకోవడం జరుగుతుందని ఈ పండగ యొక్క ముఖ్య ఉద్దేశం తెలంగాణ యొక్క సంస్కృతి, సంప్రదాయాలను తెలంగాణ యొక్క సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడం అనిఈ వేడుకలకు ప్రతి ఒక్కరు వారి కుటుంబ సభ్యులతో హాజరై ఆహ్లాదంగా గడపాలని ఉద్దేశంతో ఈ వేడుకలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమంలో బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చిన వారికి పోటీలు నిర్వహించి వారికి బహుమతులు బహుకరించడం జరుగుతుందని అలాగే సేవ సభ్యులు కూడా ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే మరియు బతుకమ్మ కార్యక్రమం ప్రగతివనం, రుద్రంపూర్ నందు జరుపుకునే రోజున బహుమతులను బహుకరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమానికి సేవా సభ్యులు వారి కుటుంబ సభ్యులతో అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సేవా సెక్రెటరీ మరియు సేవా సభ్యులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ



కార్యక్ర´మములో సేవా అధ్యక్షురాలు జి. మధుర వాణి తో పాటు లేడీస్ క్లబ్ సెక్రటరీ సునిత మురళి, సేవా సెక్రెటరీ వై.అనిత, డిజిఎం( పర్సనల్) జీ.వి మోహన్ రావు, కమ్యూనికేషన్ అండ్ సింగరేణి సేవా సమితి అధికారి మరియు సిబ్బంది ఇతర సేవా సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గిరిజన వారపు సంతల్లో వైద్య శిబిరాల నిర్వహణ

## గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం రెవిన్యూ డివిజన్ పరిధి లోని మారుమూల గిరిజన ప్రాంత ప్రజ లకు వైద్య సదుపాయాలు అందించడా నికి గిరిజన వారపు సంతల్లో వైద్య శిబి రాలను ఏర్పాటు చేయాలని పార్వతీపు రం సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి సోమవారం వైద్యాధికారులను ఆదేశించారు.సంత లకు విచ్చేసే ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా రక్తపరీక్షలు నిర్వహించాలని అ న్నారు, అందులో వ్యాధులు గుర్తించిన పక్షంలో ఉచిత వైద్య సేవలు మరియు మందులను అందించాలని తెలియజే శారు. జిల్లా కలెక్టర్ యొక్క లక్ష్యమని ఆమె వివరించారు. అదేవిధంగా మలేరి యా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన మలేరి యా, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డివిజన్ పరిధిలోని 8 మండలాల్లో 10 సంత



ప్రదేశాల్లో వైద్య శిబిరాలు నిర్వ హించాలని ఆమె పేర్కొన్నారు. గ్రామ, మండల స్థాయిలో ముందుగానే సమా చారం ఇచ్చి రోగులు శిబిరాలకు హాజర య్యేలా చూడాలని అధికారులను ఆదే శించారు...

**వైద్య శిబిరాల షెడ్యూల్:**

1.మంగళవారం నేరెళ్లవలస (సాలూరు మండలం)
2.బుధవారం-నాందేడువలస (పాచిపెంట మండలం)
3.గురువారం-మార్కెట్ యార్డు (పార్వతీపురం)
4.గురువారం - దుగ్గేరు (మక్కువ మండలం)
5.శుక్రవారం -సంతతోట (బలిజిపేట)
6.శుక్రవారం - వేటగానివలస (పాచిపెంట మండలం)
7.శనివారం - నంద (మక్కువ మండలం)
8.శనివారం - మార్కెట్ (సీతానగరం)
9.శనివారం - తోనాం బస్టాండ్ (సాలూరు)
10. శనివారం -కూనేరు (కొమరాడ మండలం)

సబ్ కలెక్టర్ ఆర్. వైశాలి మాట్లాడుతూ, “ఈ శిబిరాలను గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా మాత్రమే కాకుండా, ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా వైద్య సిబ్బంది విస్తృత అవగాహన కల్పించాలి” అని స్పష్టం చేశారు.

# గుంటూరులో నేత్ర వైద్య పై అవగాహన !

## గ్లాకోమా వైద్య నిపుణులు డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

గుంటూరు శ్రీ కన్వెన్షన్ హాల్లో మూడు రోజులపాటు వైభవంగా జరిగిన ఏపీ ఆప్తాల్మిక్ కాన్ఫరెన్స్ %-%నేషనల్ సింపోజియం నేత్ర వైద్య సదస్సులో బొబ్బిలి పట్టణానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు వివరించారు. ఈ సదస్సులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి మాత్రమే కాకుండా, దేశంలోని పలు రాష్ట్రాల నుండి నేత్ర వైద్య నిపుణులు, శాస్త్రీయ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నేత్ర వైద్యరంగంలోని ఆధునిక సాంకేతికతలు, పరిశోధన ఫలితాలు, చికిత్సా విధానాలపై విస్తృత చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు ఒంటి కన్ను గ్లాకోమా నిర్ధారణ, చికిత్సపై తన ప్రత్యేక ప్రజెంటేషన్ చేశారు. పవర్‌పాయింట్ ద్వారా గ్లాకోమా రోగుల నిర్ధారణలో కొత్త పద్ధతులు, చికిత్సలో జాగ్రత్తలు, రోగుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య నిపుణులకు వివరించారు. గత ముప్పై ఐదు సంవత్సరాలుగా గ్లాకోమా వైద్యంలో ఉన్న అనుభవాన్ని పంచుకుంటూ, ఒంటి కన్ను రోగుల వైద్యంలో తాను సాధించిన విశేష అనుభవాలను శాస్త్రీయ వేదికపై వెల్లడించారు.డాక్టర్ అప్పారావు ప్రజెంటేషన్‌ను పాల్గొన్న నిపుణులు ఎంతో ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న నేత్ర వైద్య నిపుణులు పరస్పరం చర్చలు జరిపి కొత్త అనుభవాలను పంచుకున్నారు.బొబ్బిలి ప్రాంతానికి చెందిన డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు గుర్తింపు పొందినందుకు స్థానిక ప్రజలు, వైద్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఆయనను అభినందిస్తూ, ఆయన సేవలు బొబ్బిలి ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అటుకుల బతుకమ్మ వేడుకలు

## దసరా ఉత్సవాల్లో బతుకమ్మ, మహిళా శక్తి, ఐక్యతకు ప్రతీక జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల భాగంగా రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, బీసీ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి బతుకమ్మ పూజలో పాల్గొన్నారు.బతుకమ్మ పాటలతో ప్రాంగణం అంతా మార్మోగింది.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని, ఇలాంటి సాంప్రదాయ స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని, ఇలాంటి సాంప్రదాయ పండుగలు మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పరస్పర ఐక్యతను బలపరచడంలో తోడ్పడతాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతోంది. అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా,సమైక్యతతో జరుపుకోవాలి అని కలెక్టర్ అన్నారు.స్వచ్ఛతాహి సేవ - 2025 లో భాగంగా స్వచ్ఛోత్సవ్ - పక్షోత్సవాలు లో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ లో అధికారులతో కలిసి కలెక్టర్ సెల్ఫీ ఫోటో దిగారు.ఈ వేడుకలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలతా లేనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మెప్మా పీడీ రాజేష్, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఐడిఓసి సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామగుట్టపల్లి పంచాయతీ మొదటి వార్డ్ లో మంచినీటి కోసం తిప్పలు పడుతున్న గ్రామస్తులు...

కుప్పం సెప్టెంబర్ 22/(ఎల్లో సింగం)





కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని సామగుట్టపల్లి 1 వార్డ్ నందు సుమారు గత కొన్ని నెలలుగా మంచినీటి కోసం అనేక విధాలుగా అవస్థలు పడుతున్న గ్రామస్తులు ఏమాత్రం స్థానికంగా ఉన్న నాయకులు గానీ మున్సిపాలిటీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు. గ్రామంలో వాటర్ మ్యాన్ గా పనిచేస్తున్న వ్యక్తి అహంభావంతో అశ్రద్ధతో సమాధానం చెబుతూ కేవలం ఐదు నిమిషాలు మాత్రమే నీళ్లు వదులుతాను అంటున్నాడు మా సమస్యను ఎవరితో చెప్పుకోవాలి నీళ్ల కోసం గ్రామంలో బిందెలతో కొట్టుకోవడం రోజు గొడవలే అని గ్రామస్తులు తెలిపారు. వీటి పట్ల మున్సిపల్ కమిషనర్ పరిశీలించి గ్రామస్తులకు నీటి కొరత తీర్చాలని గ్రామస్తులు కోరారు

# కార్మికులకు ఇచ్చే లాభాల్లో 50% పైగా కోత విధించారని ఆగ్రహం

- కాపు కృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం
- మొత్తం రూ. 6394 కోట్ల లాభాలు గడిస్తే, కేవలం 2360 కోట్లలో 34% ఇవ్వడం ఏమిటని నిలదీత
- దసరా పండుగ పూట కార్మికులకు చేదు కబురు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సమైక్య రాష్ట్రంలో అయినా, ఇప్పుడైనా సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహమే చేసింది.
- నమ్మి ఓటేసినందుకు సింగరేణి కార్మికుల ను నయ వంచన చేసిందని మండిపాటు
- బిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికుల సంక్షేమం.. కాంగ్రెస్ పాలనలో ఘోరమైన సంక్షోభం అంటూ ఆగ్రహం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైంది.దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పి కార్మికుల కడుపు మీద కొట్టి తీవ్ర నిరాశకు నెట్టారు. మొత్తం లాభం 6394 కోట్ల నుండి కాకుండా, 2360 కోట్ల నుండి బోనస్ చెల్లించడం దారుణం.పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి సింగరేణి కార్మికులను దారుణంగా మోసము చేశారు.ఇంకా గతడాది కూడా ఇదేవిధంగా మోసం చేసి, బోనస్ లో సుమారు 50% వాటా కోత విధించారు.మొత్తంగా సంస్థ గడించిన లాభాల ఆధారంగా ప్రతి ఏడాది కార్మికులకు ఇచ్చే బోనస్ ను కూడా బోగస్ చేసారు.లాభాల వాటలో నికర లాభం నుండి సుమారు 75% కోత విధిస్తూ కార్మికులకు చేసిన అన్యాయాన్ని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.ఎంతో శ్రమించి సంస్థకు మంచి ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా సుమారు 5 లక్షలు వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో కేసీఆర్ సర్కారు ఎప్పుడైనా నికర లాభంలో కార్మికులకు వాటా ఇచ్చారు.కాంగ్రెస్ మాత్రం వచ్చిన లాభాన్ని మూడో వంతు పక్కన పెట్టి మిగిలిన ఒక వంతులో వాటా ఇవ్వడం దుర్మార్గం.

గతేడాది సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని పక్కన రూ.2,289 కోట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. ఇప్పుడు 4034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారు! గత సంవత్సరం 33% ఇవ్వగా మిగిలిన 67% ఈ సంవత్సరం ఇస్తానన్న 34 శాతం మిగిలిన 66% తో ఏ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినంక ఒకే సంవత్సరంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి అని రెండుసార్లు అమౌంట్ ని ఉంచుతున్నారు.కార్మికులకు హక్కుగా రావాల్సిన వాటా ఎవరి జేబులకు మళ్లిస్తున్నట్లు?కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం.కెసిఆర్.మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకు పోయింది.కార్మికుల కష్టానికి తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకు పోయింది.కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు.సమైక్య రాష్ట్రంలో 1998-99 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 11నుండి 16 శాతమే. అప్పుడున్న ప్రభుత్వాలు యూనియన్లు 12 సంవత్సరాల లో 6% మాత్రమే పెంచడం జరిగింది. కానీ టీబీజీకేఎస్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 16% నుండి 32 శాతం వరకు పెంచడం జరిగింది 10 సంవత్సరాలలో 16% పెంచడం జరిగింది. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నికర లాభం నుండి సింగరేణి సంస్థ అభివృద్ధి గాని దాదాపు నాలుగు వేల కోట్లు పక్కన పెట్టడం జరిగింది మరి కార్మికులకు ఇస్తున్న 34% ఇవ్వగా మిగిలిన 66% సింగరేణి సంస్థ అభివృద్ధికే కదా స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ఎంతో ఉదారతతో వ్యవహరించి ఏ రాష్ట్రం ఏర్పడినప్పుడు లేని ఇంక్రిమెంట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే సింగరేణి కార్మికులకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది సకల జనుల సమ్మె చేసి నష్టపోయిన జీతం సింగరేణి కార్మికులకు మరల ఇవ్వడం జరిగింది.2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారు.లాభాల వాటాను 16 శాతం ఉన్నదానిని 32 శాతం వరకు పెంచిన ఘనత తెలంగాణ కేసీఆర్ కే దక్కుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే సింగరేణి కార్మికుల జీవితాల్లో చీకటి నింపే ప్రయత్నం చేస్తుంది.సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, నికర లాభం లో 34% బోనస్ గా ప్రకటించాలని వచ్చిన నికర లాభం నుండి 34% ఇస్తే సుమారుగా ప్రతి ఒక్క కార్మికునికి ఐదు లక్షల వరకు వస్తాయి. టీబీజీకేఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ .




తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో ఎంతో కీలకంగా ఉన్న సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే టీబీజీకేఎస్, బి ఆర్ ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. కార్మికుల పక్షాన పోరాటం చేస్తుంది. దీనిలో భాగంగా రేపు అన్ని మైన్స్ ల మీద అన్ని డిపార్ట్మెంటులలో అన్ని ఆఫీసులలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేయాలని పేర్కొన్నారు. సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ గడప రాజయ్య, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రజలు పోలీసులతో నేరుగా మాట్లాడి.. తమ సమస్యలను నేరుగా చెప్పుకునేందుకే ఈ వేదికావకాశం...


## జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

**ఫిర్యాదుదారులు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి, సమస్యలను వివరించి, చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్. వి.మాధవ్ రెడ్డి సోమవారం జిల్లా పోలీ స్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలిం చారు.కుటుంబ కలహాలు, సైబర్ మోసా లు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త, అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివా దాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధి కారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యా దు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు.తీసుకున్న చర్యల కు సంబంధించిన నివేదికను జిల్లా పోలీ సు ప్రదాన కార్యాలయానికి అందజే యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 13 ఫిర్యాదు లు అందినట్లు జిల్లా ఎస్పీ వి.మాధవ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీ ఆర్బీ సీఐ ఆదాం, సీసీఎస్ సీఐ అప్పా రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత నాగా సీతారాములు కి ఘన సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ను సుజాతనగర్ లోని వారి నివాసంలో సోమవారం పాల్వంచ పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షులు బాణోత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్, లాలు నాయక్, తులసీరాం నాయక్, టెలికం సభ్యులు బోదాస్ కనకరాజు, సీనియర్ నాయకులు కున్సోత్ కిషన్, మంగీలాల్, చంటి, రాజు, కళ్యాణ్, రత్నాకర్ లు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నా అంటూ సేవా కార్యక్రమాలు చేస్తు అందరివాడిగా పేరున్న నాగా సీతా రాములు ప్రజల అవసరాలను గుర్తించి, స్పందించి, అందించే సేవ చేయడంలో మరింతగా ముందుకు సాగాలని కోరారు.

# శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయం లో దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ప్రారంభోత్సవం

కైకలూరు ఎల్లో సింగం ప్రతినిధి:-



కైకలూరులోశ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయం లో దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు ప్రారంభోత్సవం సందర్భంగా అమ్మవారికిసారె సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటి చైర్మన్ - మాజీ మంత్రి వర్యులు - నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు " డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు గారు, తెలుగుదేశం పార్టీ -జనసేన పార్టీ - భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నదులు మానవాళి మనుగడకు జీవనాడులు

## సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

### ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో కృష్ణవేణి తల్లికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన సాగునీటి సంఘాల రాష్ట్ర నేతలు, జలవనరుల శాఖ అధికారులు

మానవ దేహానికి నాడీ వ్యవస్థ ఎంత ముఖ్యమో, దేశానికి నదీ వ్యవస్థ అంత ముఖ్యమని, నదులు లేకపోతే మన జీవితం కష్టతరమౌతుందని రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ-దిశ నిర్దేశంతో, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు సూచనలతో ప్రపంచ నదుల దినోత్సవ సందర్భంగా ఈరోజు ఉదయం విజయవాడ ప్రకాశం బ్యారేజి దగ్గర వున్న కృష్ణవేణి తల్లి విగ్రహానికి సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు స్థానిక జలవనరుల శాఖ అధికారులతో కలసి కృష్ణానది సుభిక్షంగా ఉండాలని స్మరించుకుంటూ పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఆదినుంచి నదుల చెంతన మానవుడు వ్యవసాయం చేసుకుంటూ అక్కడే నివాసాలు ఏర్పరచుకోవటంతో నాగరికతకు నాంది పలికిందని ఈ విధంగా మానవ జీవన మనుగడ నదులతో ముడిపడి ఉందని ఈ నదుల మీద మనం నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించుకుని డ్యామ్ ల ద్వారా జల విద్యుత్, కాలువల ద్వారా సాగునీరు, త్రాగునీరు, సరుకులకు జల రవాణాను వినియోగించు కుంటున్నామని అలాగే ఈ నదుల వలన ఏర్పడిన ఇసుక మన దేశ నిర్మాణ రంగంలో కీలకపాత్ర వహించి ఎంతోమందికి జీవనోపాధి కలుగుతోందని ఇలా మన రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నావంటి పెద్ద నదులు, ఏలేరు, చెయ్యేరు, పాపాగ్ని, స్వర్ణముఖి వంటి చిన్న నదులు వున్నాయని, వీటిని పరిరక్షించుకోవలసిన సామాజిక బాధ్యత మనందరిమీద ఉందని వీటిని దురాక్రమణలకు గురికాకుండా కాపాడు కోవాలని, ఈ ఆక్రమణల వలనే గత సంవత్సరం అధిక వర్షాలకు కృష్ణానది, బుడమేరు ప్రధాన డ్రెయిన్ నుంచి వచ్చిన భారీ వరదల వల్ల విజయవాడ పట్టణం, కృష్ణా డెల్టా ఆయకట్టు అతలాకుతలమైన విషయం మనందరికి విదితమేనని, ఇదే కాకుండా ఆదినుంచి మనకు జీవనోపాధి కల్పించిన నదులను నదీమతల్లులుగా పూజించుకోవటం ఆనవాయితీ అని, దీనిలో భాగంగా కృష్ణా, గోదావరిలాంటి పెద్ద నదుల మీద పుష్కరాలు, కుంభమేళాలు వంటి సంబరాలు మనం జరుపుకుంటున్నామని, ఈ నదుల పూజించుకుని సంస్కృతిని కాపాడాలనే ఉద్దేశ్యంతో 2014-2019 లో జలసిరికి హారతి కార్యక్రమాన్ని అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారని, మరలా ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇటీవల శ్రీశైలం జలాశయం దగ్గర జలసిరికి హారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని తెలిపారు. నదుల అనుసంధానం ద్వారానే రాష్ట్రాల అభివృద్ధి జరుగుతుందని బలంగా నమ్మిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2014లోనే రాష్ట్రంలోని బహుదా, వంశధార, నాగావళి, ఏలేరు, గోదావరి, కృష్ణా, పెన్నా సప్తనదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి మొదటి విడతగా కృష్ణా-గోదావరి నదులను పట్టిసీమ ద్వారా అనుసంధానం చేసి 2015-2019 లో 268 టి.ఎం.సి.ల గోదావరి జలాలను కృష్ణా డెల్టాలోని



ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాల్లోని 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరుగా ఇవ్వటం వలన రైతులకు రు.50 వేల కోట్ల ఆదాయం రావటమే కాకుండా భారతదేశ జి.డి.పి.లో కృష్ణాజిల్లా 2వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రపంచ నదుల దినోత్సవం 2025 నినాదం "మన నదులు - మన భవిష్యత్తు" స్ఫూర్తితో నీటి సంఘాల ప్రతినిధులు, జలవనరుల శాఖ అధికారులు,ఆయకట్టుదారులరూ రాష్ట్రంలోని ప్రధాన నదులను పరిరక్షించుకోవటానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం బ్యారేజి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యు.సత్య రాజేష్ , డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కటారి కోటేశ్వరరావు, జలవనరుల శాఖ సిబ్బంది పి.అప్పారావు, వి.కిరణ్ కుమార్, పి.భాస్కర రావు, ఏ.ఎస్.ఎన్. మూర్తి, వై.గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారినపడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

## కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంజిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్. ఆధ్వర్యంలో ఈ రోజు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా మొత్తం సుమారుగా 250 ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది. సరిగా పత్రాలు లేకుండా నెంబర్ ప్లేట్లు లేని 100 ద్విచక్ర వాహనాలను,08 ఆటోలను సీజ్ చేయడం జరిగింది.సుమారుగా 20,000/- రూపాయల విలువగల మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని అక్రమంగా బెల్ట్ షాపులను నడుపుతున్న 05 గురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.అదే విధంగా ఈ తనిఖీలలో అక్రమంగా నిల్వ ఉంచిన 128 గ్యాస్ సిలిండర్లను స్వాదీనం చేసుకుని కనకరాజు అను వ్యక్తిపై కేసు నమోదు చేశారు.2000/- రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడమైనది.అనంతరం అక్కడ ప్రజలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక మరియు సాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మట్కా,జూదం, బెట్టింగ్, గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.విపత్కర సమయాల్లో ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను పొందాలని తెలిపారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.నేరాల నియంత్రణ కొరకు తమ నివాస ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మద్యం




సేవించి వాహనాలను నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ మరియు ఎస్సైలు రమణా రెడ్డి,భాదవత్ రవి,సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలో ఇది మరోసారి ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితం

## కార్మికులకు ఆనందాలు నింపే లాభాల ప్రకటన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి.దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎం.డి, ఎన్ బలరాం నాయక్, డైరెక్టర్స్ మరియు సింగరేణి ఉద్యోగులందరికీ, డిఎల్ఆర్ కార్మికులందరికీ కొత్తగూడెం ఐఎన్టియుసి సింగరేణి ఉద్యోగులందరికీ, డిఎల్ఆర్ కార్మికులందరికీ కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మరియు కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ నాయకులు అభినందనలు తెలియజేయడం జరిగిందిసింగరేణి కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మొత్తం ?2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు కేటాయించడం జరిగింది, సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు ?802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు. ఒక్కో కార్మికునికి సగటున ?1.95 లక్షలు అందనున్నాయి, కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా ?5,500 చొప్పున ఇవ్వనున్నారు ,పెర్మనెంట్ మరియు కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం ?819 కోట్లు చెల్లించనుంది



# తిరుపతిలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం సందర్శించిన పులివర్తి సుధా రెడ్డి

**తిరుపతి సెప్టెంబర్ 22(ఎల్లో సింగం)** విశ్వవిద్యాలయంలో జరిగిన "విజన్ ఆఫ్ వికసిత్ భారత్ , సేవా పర్వ - 2025 ఆర్ట్ వర్క్ షాపులో" ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి.పులివర్తి సుధా రెడ్డి ఘన స్వాగతం పలికిన సంస్కృత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి, రిజిస్టర్ వెంకటనారాయణ రావు, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరావు,ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఆఫ్ ఆర్ట్స్ రీజినల్ డైరెక్టర్ రాఘవన్,ఇతర సభ్యులు .వికసిత భారత్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన సంస్కృత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి,పులివర్తి సుధారెడ్డి,రిజిస్టర్ వెంకటనారాయణ రావు,రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరావు, ఐ.జి.ఆన్.సి.ఏ డైరెక్టర్ రాఘవన్, ఆర్టిస్ట్ సాగరిక .పులివర్తి సుధా రెడ్డి శాలువాతో సత్కరించిన సంస్కృత యూనివర్సిటీ రిజిస్టర్ వెంకటనారాయణ రావు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు.సంస్కృత యూనివర్సిటీలో చిత్రలేఖనం పోటీల వర్క్ షాప్ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థులను,ఆర్టిస్టులను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధా రెడ్డి.వికసిత్ భారత్ దేశంలోని 140 కోట్ల ప్రజలు ఆకాంక్ష అని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కలిసి పని చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధితో పాటు పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చెందుతాయని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి.విజన్ 2047లో మహిళలను భాగస్వాములు చేసేందుకు అవసరమైన చట్టాలు విధానాలు రూపొందించాలని డిల్లీలో నిర్వహించిన నీతి ఆయోగ్ సదస్సులో ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాలకు పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో, ప్రతి నియోజకవర్గంలో, ప్రతి గ్రామంలో వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు అని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి.విషన్ 2020, కోవిడ్,కోవిడ్ వ్యాక్సిన్,పలఘవ్ ఉగ్రదాడిని ఎదురుకున్నది ఒక్క భారత దేశం మాత్రమే అని తెలిపారు.నాకు ఒక విషన్ ఉంది.నేను ఒక విద్యార్థి లాగా మీలో ఒకరిలాగా పాల్గొనాలి ఉంది.నాకు చాలా ఆశయాలను సాకారం చేసుకోవాలన్న తపన ఉంది కానీ ప్రతి విద్యార్థికి ఒక ఆశయం ఉంటుంది.మీరు కన్న కళలను సహకారం అయ్యే విధంగా ముందుకు వెళ్ళాలని విద్యార్థులకు పిలుపునిచ్చిన పులివర్తి సుధా రెడ్డి.మెగా కార్పొరేట్ క్రికెట్ టి- 20 విజేతలకు బహుమతి ప్రధానం చేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు.పీ.ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం ను సందర్శించిన పులివర్తి సుధా రెడ్డి.మొట్ట మొదటి సారిగా ఈ విద్యాలయం సందర్శించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపిన పులివర్తి సుధా రెడ్డి.ఆహ్లాదకరమైన వాతావరణంలో



ఈ విద్యాలయం స్థాపించడం చాలా సంతోషంగా ఉంది. పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించిన పులివర్తి సుధా రెడ్డి.విద్యార్థులు, పెద్దలు, ఆర్టిస్టులు వేసిన చిత్రలేఖనంను తిలకించిన పులివర్తి సుధా రెడ్డి.చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని శాలువాతో సత్కరించిన పులివర్తి సుధా రెడ్డి,సంస్కృత యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కృష్ణమూర్తి.ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఆర్టిస్టులు, సంస్కృత యూనివర్సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం....

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-** బొబ్బిలి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో దసరా ఉత్సవాల్లో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ఈ ఉత్సవాలు అక్టోబర్ 2 వరకు ఘనంగా నిర్వహించనున్నారు బొబ్బిలి పట్టణంలోని వివిధ కూడలిలో శ్రీ కనక దుర్గ అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించా రు అలాగనే గ్రామీణ ప్రాంతంలోని జగన్నాధపురం, దిబ్బగుడివలస, కోమ టిపల్లి గొల్లపల్లి, కలవరాయి, మెట్టవల స వంటి అనేక గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ట చేశారు బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామంలో వేద పండితులు వేమకోటి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జగన్నాధపురంలో ఉన్న టువంటి యువతి యువకులు సోమ వారం వేకువజామున ముందుగా శ్రీ సరే పోలమ్మ ఆలయంలో మాలధారణ చే సుకొని భవాని మాల స్వీకరించిన అనం తరం గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారు. సుమారు 60 మంది భవాని స్వాములు అమ్మవారి విగ్రహాన్ని బొబ్బిలి నుంచి ఊరేగింపుగా తీసుకొని వచ్చి ప్రతిష్టించారు. అంతకుముందు గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించే గోపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ, మాజీ



సర్పంచ్ బొద్దల సత్యనారాయణ, ఎంపీ టీసీ రౌతు తిరుపతిరావు గ్రామ పెద్దలు ఉరిటి సూరినారాయణ, కనిమరకల సూర్యనారాయణ,తెంటు వెంకట పురు షోత్తమ నాయుడు భవానీ స్వాములు పాల్గొన్నారు....

# టిటిడిలో వైసీపీ దోపిడీపై మన్నూరు సుగుణమ్మ ఫైర్ !

**- భారీ అవినీతి బహిరంగం CCTV ఫుటేజ్ తో బయటపడిన నిజాలు**
**- టిటిడి మాజీ అధికారులు, నాయకులపై తీవ్ర ఆరోపణలు**
**- "లోక్ అదాలత్" కేసులు - నిజాయితీపై ప్రశ్నలు**
**- వైసీపీ పాలనలో రియల్ ఎస్టేట్ దందా -శ్రీవారి హుండీ డబ్బుతో దోషులపై కఠిన చర్యలే మార్గం - టీడీపీ డిమాండ్**
**- దొంగతనానికి పుణ్యకార్యం ముసుగు వేయొద్దు అవినీతి వీరులు జైలుకే**
**- APG&BC ఇంచార్జి, తిరుపతి మాజీ మీాూమన్నూరు సుగుణమ్మ**

**తిరుపతి సెప్టెంబర్ 22(ఎల్లో సింగం)** APG&BC ఇంచార్జి, తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, తిరుపతి మాజీ MLA మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశం లో సుగుణమ్మ వారు, సూర సుధాకర్ రెడ్డి, ఆర్. సి మునికృష్ణ, దంపూరి భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.తిరుమల తిరుపతి దేవస్థానంలో (%ుణ%) గత వైసీపీ పాలనలో చోటుచేసుకున్న భారీ అవినీతి, దోపిడీపై ఇప్పుడు బయటపడుతున్న సాక్ష్యాలు భక్తులందరికీ కలవరపెడుతున్నాయి. పరకామని, హుండీ, లడ్డూ ప్రసాదానికి సంబంధించిన సరుకులు అన్నీ దోపిడీకి గురై, కోట్లాదిభక్తుల విశ్వాసాన్ని తుంచేశారు. ఇప్పుడు CCTV ఫుటేజ్ తో బయటపడిన విషయాలు చాలా భయంకరంగా ఉన్నాయి. సాధారణ ఉద్యోగి స్థాయి నుండి,అప్పటి పెద్దలైన మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ,మాజీ ఈఓ ధర్మారెడ్డి వరకూ ఈ దోపిడీలో భాగమయ్యారని స్పష్టమవుతోంది. భక్తుల హుండీ నుంచి వచ్చిన డబ్బును రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టడం,ఆధారాలను ధ్వంసం చేయడం వంటి సంఘటనలు ఒక్కటే చెబుతున్నాయి వైసీపీ పాలనలో శ్రీవారి ఆస్తులు సిస్టమాటిక్‌గా దోపిడీకి గురయ్యాయని.ఇక ఇప్పుడు కరుణాకర్ రెడ్డి చెబుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. అసలు సత్యం ఏమిటంటే మీ పాలనలోనే ఈ దోపిడీ ఎక్కువ స్థాయికి చేరింది. మీరు నిజాయితీగా ఉంటే, ఎందుకు కేసులు 'లోక్ అదాలత్'లో సెటిల్ చేశారు? ఎందుకు ప్రధాన నిందితులకు రాజకీయ రక్షణ ఇచ్చారు? ఎందుకు కోట్ల రూపాయల ఆధారాలు నాశనం చేశారు



భక్తుల డబ్బును లూటీ చేసి ఆస్తులుగా మార్చుకున్న తర్వాత తిరిగి ఇచ్చామని చెప్పుకోవడం ధర్మం కాదు, దోషాన్ని కప్పిపుచ్చుకోవడమే. ఇది దొంగదొంగతనమైపోయాక డబ్బు కొంచెం తిరిగి ఇచ్చేశాం అన్నట్టే.భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసి,ఆ తర్వాత దానిని పుణ్యకార్యం లాగా చూపడం అనేది మరింత పెద్ద అవమానం.ఇందులో ఉన్న పెద్ద పెద్ద చేపలపై మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ,ఇతర వైసీపీ నాయకులైనా కఠిన చర్యలు తీసుకోవాలి.తిరుమల ఆలయ సంపదను భవిష్యత్తులో ఎవరూ తాకలేని విధంగా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలి.శ్రీవారి ఆస్తి మీద దోపిడీ చేసిన వారెవరు అయినా జైలుకెళ్లక తప్పదు. భక్తుల విశ్వాసాన్ని మోసం చేసిన వారికి కఠిన శిక్ష తప్పనిసరిగా ఉండాలి.

వైసీపీ పాలనలో భక్తుల భక్తిని, శ్రీవారి ఆస్తిని అవినీతి కోసం వాడుకున్నారన్నది చరిత్రలో నల్ల అక్షరాలతోమిగిలిపోతుంది. తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర ప్రజలతో కలిసి ఈ అవినీతిని పూర్తిగ బయటపెట్టి,బాధ్యులను శిక్షించే వరకు వెనక్కి తగ్గదు. ఈ మీడియ సమావేశానికి తిరుపతి నగరపార్టీ అధ్యక్షులు చినబాబు, రాష్ట్ర నాయకులు బుల్లట్ రమణ, మన్యం శ్రీనివాసులు, కోడూరు బాలసుబ్రమణ్యం, మునిశేఖర్ రాయల్ , ఆముదాల తులసి , మధు ,బ్యాంకు శాంతమ్మ , రేవతి , సూర్య కుమారి ,హేమావతి , సుజాతమ్మ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా యూట్యూబ్ జై సంగం అధ్యక్షులుగా న్యూస్ వన్ తెలుగు ఛానల్ సీఈవో రెహమాన్



**నెల్లూరు, సెప్టెంబర్ 22/(ఏల్లో సింగం)** జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ యూట్యూబర్స్ జయ్ సంఘం యొక్క బలోపేతం కొరకు సీనియర్ పాత్రికేయ సోదరులు న్యూస్ వన్ తెలుగు చానెల్ సీఈవో రెహమాన్ కు నెల్లూరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యత లు ఇస్తూ యూనియన్ యొక్క విధి విధానాలు అనుసరిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మనలాంటి యూట్యూబ్ నేర చానెల్స్ నిర్వహిస్తున్న యాజమాన్యం మరియు అందులో ఉన్న సిబ్బందికి మన యూనియన్ నందు చేర్పిస్తూ యూనియన్ యొక్క బలోపేతం కొరకు కృషి చేయాలని తెలుపుచున్నాను.దీనిలో భాగంగా మీరు ఉన్న కావలి పరిసర ప్రాంతాల యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్ జర్నలిస్టులకు పిలుపు నిచ్చి మన జయ్ సంఘం విధి విధానాలు తెలియజేస్తూ ఒక పరిచయ సమావేశం నిర్వహించాలని, మరియు నెల్లూరు పట్టణం నందు జిల్లా వ్యాప్తంగా మరొక సమావేశం నిర్వహించాలని కోరడమైనది.ఇప్పటికే మన యూనియన్ నందు ఉన్న నెల్లూరు పరిసర ప్రాంతాల సోదరులు భాను ప్రకాష్, దయాకర్, మరియు మిగతా సోదరులు అందరు కలసి కట్టుగా సోదరభావంతో ఉండాలని మీ ఆధ్వర్యంలో మీ జిల్లా వ్యాప్తంగా యూనియన్ బలోపేతం చెందాలని కోరడమైనది.ధన్యవాదములు.

## మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**సీతంపేట సెప్టెంబర్ 22(ఎల్లో సింగం)** మండలకేంద్రంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో స్వస్తి నారి సశక్త్ పరివార్అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈశిబిరాన్ని ఐటిడి ఎ పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి మెగా వైద్య శిబిరాలు మహిళలకుఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి 369రోగులు వచ్చారు. అయితే దీనిలో ఎన్సిడి కేసెస్ 104, గైనకాలజిస్ట్ 73,పీరియాటిక్ 52, హార్ట్ 37, కంటి రోగులు 20, డెంటల్ 18 ఇయర్ 21ఎమర్జెన్సీ 20 క్యాన్సర్ స్క్రీనింగ్ 24 పరీక్షలు చేశారు. అనంతరం రక్తదానశిబిరం నిర్వహించగా, 36 యూనిట్లు సేకరించారు చుట్టుపక్కల గ్రామాలు,మండలాల నుండిప్రజలు వచ్చి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. రోగులకుమందులు ఉచితంగా పంపిణీ చేశారు, అత్యవసర కేసులను ఆసుపత్రిలోవైద్య సేవలు అందిస్తున్నారు. అంతకుముందు పిఒ ఏరియా ఆసుపత్రినిక్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు వైద్య సేవలు ఏ విధంగాఅందుతున్నాయోసూపరింటెండెంట్ శ్రీనివాసరావుకి అడిగి అతెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచో విజయ, వైద్యనిపుణులు రాజేష్, జస్వంతి, కుటమి నాయకులు రమణమ్మ, చిరంజీవిలుతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో మధ్యాహ్నం 3.00 - 5.00 గం.ల వరకు గ్రీవెన్స్

## జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి




**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** గ్రామ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు వ్యయ ప్రయాసలు కోర్చి జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేదని, ఎటువంటి సమస్య అయినా గ్రామస్థాయిలోనే పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులకు స్పష్టం చేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పీజీఆర్ఎస్ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించగా,జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత ఇందులో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా గ్రామ పరిపాలనను మరింత శక్తివంతంగా మార్చాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి సమస్య కూడా గ్రామస్థాయిలో నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామస్థాయిలో అర్జీలు ఇచ్చిన కూడా పరిష్కారం అవుతాయనే నమ్మకం కలిగించాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా అధికారులందరూ గ్రామస్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి, గ్రామస్థాయిలో అర్జీల పరిష్కారంపై శిక్షణ ఇవ్వాలని అన్నారు. ప్రతీ గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రామస్థాయి అధికారులు అందరూ అందుబాటులో ఉండి గ్రీవెన్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దాంతో పాటు గ్రామ ప్రజలకు ఉన్న సమస్యలన్నింటిపై అక్కడికక్కడే అర్జీలను తీసుకునేలాప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించాలని, దానికి సంబంధించిన తేదీలు ముందుగా నిర్ణయించుకొని గ్రీవెన్స్ డే నిర్వహించాలని తెలిపారు. తద్వారా గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలన్నీ కూడా జిల్లా కేంద్రం వరకు రాకుండా పరిష్కారంఅవుతాయని కలెక్టర్ ఉద్బోధించారు. గ్రామాల్లో ఇచ్చిన వాటిని పిజిఆర్ఎస్ వెబ్ సైట్ నందు నమోదు చేయాలని, గ్రామ స్థాయిలోని ప్రతి కేసును పరిశీలించి, న్యాయం జరిగిందా? లేదా? అని ఆడిట్ చేయించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. గ్రామంలో అర్జీ ఇస్తే కలెక్టర్ కి ఇచ్చినట్లేనన్న భావన తీసుకురావడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ముఖ్యంగా పింఛన్ల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకున్న అర్జీదారుల వివరాలను గ్రామస్థాయిలో ముందుగానే సేకరించి అర్హులు, అనార్హుల జాబితాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మండలస్థాయిలో కూడా ప్రతి అధికారి వద్ద జాబితాలు సిద్ధంగా ఉండాలని చెప్పారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలు, పరిష్కరించబడిన, పరిష్కారానికి సిద్ధంగా ఉన్న వివరాలు జాబితా కూడా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయి అధికారులు అందరూ గ్రామ పరిపాలన శక్తివంతం చేయడానికి గట్టిగా ప్రయత్నం చేయాలని కలెక్టర్ హితవు పలికారు. అలాగే రెవెన్యూ సమస్యల కొరకు ప్రత్యేకంగా డ్రైవ్ ను చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు. గ్రామస్థాయిలో గ్రామ అధికారులు చేసే పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంతో పాటు రెవెన్యూ సమస్యలు కూడా తీసుకొని, వాటిని పరిష్కరించేలా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ అంశాలన్నీ న్యాయం, చట్టాలతో ముడిపడి ఉన్నందున రెవెన్యూ కోర్టు ద్వారా న్యాయపరంగా నోటీసులు జారీ చేసి పరిష్కరించవలసి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుకే గతేడాదిగా వచ్చిన పిటిషన్ లన్ని సమీకరణ చేసి, అధికంగా సమస్యలు వచ్చిన గ్రామాలను గుర్తించి, అక్కడ మరోసారి తహశీల్దారు సమక్షంలో గ్రీవెన్స్ డే ను నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండా నియోజకవర్గ స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే నిర్వహించాలని నిర్ణయించుకున్నామని, జిల్లాలో నలుగురు ఐఏఎస్ అధికారులు ఉన్నందున, ఒక్కో అధికారి ఒక నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలపై గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరూ గ్రామ పరిపాలనను మరింత శక్తివంతంగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి, జిల్లా నీటియాజమాన్య ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డా.టి.కనకదుర్గ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.భాస్కరరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.ఎస్.మన్మథరావు, జిల్లా ఉద్యానవన శాఖాధికారి టి.సంతోష్ కుమార్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి.కొండలరావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి.లక్ష్మణరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు, జిల్లా విద్యా శాఖాధికారి బి.రాజ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎం.బాల సరస్వతి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.బాలమాన్ సింగ్, ఇతర జిల్లా అధికారులు

# ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లపై రికవరీల పేరుతో వేధింపులు ఆపాలి

## - సిఐటియు డిమాండ్





**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:** సోమవారం పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు భారీ సంఖ్యలో కదిలి వచ్చి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై మన్మధరావు, కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూ...20 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకంలో అత్యంత ముఖ్యమైన పాత్ర వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నేటికీ కనీస వేతనాలు చెల్లించుకుండా ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలు పెంచకపోగా ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆడిట్ పేరుతో లక్షల రూపాయలు రికవరీలు విధించి జిల్లా అధికారులు వేధింపులకు గురిచేస్తున్నారని, ఈ వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు! ఇతర జిల్లాలలో ఉపాధి హామీ పథకంలో అవసరమైన స్టేషనరీ ప్రభుత్వం సరఫరా చేస్తుండగా పార్వతీపురం మన్యం జిల్లాలో మాత్రం స్టేషనరీ సరఫరా చేయకుండా స్టేషనరీ నీ ఫీల్డ్ అసిస్టెంట్లు కొనుగోలు చేయమనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు సుమారు నెలకు 10 లక్షల రూపాయల వరకు స్టేషనరీ నిమిత్తం ఫీల్డ్ అసిస్టెంట్లు చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయ మై జిల్లా అధికారులకు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి అనేక సందర్భాల లో తెలియజేసినప్పటికీ కల్లబొల్లి కబుర్లు చెప్పి తప్పించుకుంటున్నారని ఈ ధోరణి మారకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు, జాబ్ కార్డులు స్టేషనరీ ,రికార్డులు ప్రభుత్వ మే సరఫరా చేయాలని లేని యెడల విధులను బహిష్కరించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు సిద్ధపడతారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు అందరీ నీ ఐక్యం చేసి సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమస్యల పరిష్కారానికై జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, పిడి రామచంద్రరావు తో చర్చించి సమస్యలపై సానుకూలంగా స్పందించారు. పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు .ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సిఐటియు నాయకులు గొర్లి వెంకటరమణ , బి సూరిబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు ఎం.హరనాథ్ ,వెంకటరమణ ఆర్ ఆదినారాయణ, ఏ సంఘం నాయుడు, మోహన్ దాస్ లతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిహెచ్సి వైద్యులు సమ్మెకు సన్నద్ధం



**సీతంపేట సెప్టెంబర్ 22(ఎల్లో సింగం)** ఇన్-సర్వీస్ పిజి కోటాను పునరుద్ధరించాలని, టైమ్ బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని కోరుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోపనిచేస్తున్న వైద్యులు సమ్మెకు సన్నద్ధమయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రైమరీహెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ తరపున వైద్యులు భాను ప్రతాప్, చాందిని,సత్యవేణి, శివశంకర్ సోమవారం స్థానిక ఐటిడిఎ పిఒ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50శాతం ట్రైబల్ అలవెన్స్ మంజూరని,నోషనల్ ఇన్క్రిమెంట్స్, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకురూ.5000 అలవెన్స్, నేటివిటీ, అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కరించాలనికోరారు. అలాగే పిహెచ్సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైనవారాంతపు సెలవు, వైద్యుల జాబ్ చార్ట్ ఇవ్వాలని కోరారు. దీర్ఘకాలంగాపెండింగ్ ఉన్న డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లినా ఇంతవరకుపరిష్కారం కాలేదు. దీంతో తాము నిరసనకు దిగక తప్పడంలేదని తెలిపారు.తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే,గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మెకు దిగుతామనితెలిపారు. వైద్య సేవల్లో అంతరాయం కలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేఅవుతుందని అన్నారు.

# శ్రీ గాయత్రీ దేవిగా శ్రీ కనకదుర్గమ్మ



**విజయవాడ, (ఎల్లో సింగం)** శరన్నవరాత్రిమహోత్సవములలోశ్రీ కనకదుర్గమ్మ వారు శ్రీ గాయత్రీ దేవిగా దర్శనమిస్తున్నారు.. సకల మంత్రాలకీ మూలమైన శక్తిగా,వేదమాతగా ప్రసిద్ధిపొంది ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన దేవత గాయత్రీ దేవి. ఈ తల్లి శిరస్సుయందు బ్రహ్మ, హృదయమందు విష్ణువు, శిఖయందు రుద్రుడు నివసిస్తుండగా త్రిమూర్త్యాంశగా గాయత్రీదేవి వెలుగొందుతున్నది. సమస్త దేవతామంత్రాలకీ గాయత్రీమంత్రంతో అనుబంధం ఉంది. గాయత్రీమంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే ఆయా దేవతలకు అన్నాదులు, ప్రసాదాలు నివేదన చేయబడ తాయి. గాయత్రీ అమ్మవారిని దర్శించటం వలన ఆరోగ్యం లభిస్తుంది. గాయత్రీమాతను వేదమాతగా కొలుస్తూ,గాయత్రీ మాతను దర్శించడం వలన సకల మంత్రసిద్ధి తేజస్సు, జ్ఞానము పొందుతారు.

# ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అడిగిన ప్రశ్నకు గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందన...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–
రాష్ట్రంలో గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని అసెంబ్లీ లాబీలో గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీ సమావేశం సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన జనాభా 50% కంటే ఎక్కువగా ఉన్న ప్రాంతాలను షెడ్యూల్డ్ ఏరియాలుగా ప్రకటించేందుకు 496 గ్రామాలపై ప్రతిపాదన సిద్ధమై పరిశీలనలో ఉందని తెలిపారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చే అంశంపై జిల్లా కలెక్టర్‌ను నివేదిక ఇవ్వమని కోరినట్లు వెల్లడించారు. తొమ్మిది గ్రామపంచాయతీలకు చెందిన 60 గ్రామాలలో 25,000 పైగా గిరిజన జనాభా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు.
గిరిజన సంక్షేమానికి రూ. 8,159 కోట్లు కేటాయించడంతో పాటు,
– "అడవి తల్లి బాట" పథకం కింద రూ. 1,005 కోట్లతో 1,069 కి.మీ. రహదారులు నిర్మాణం,




– బిఎస్ఎన్ఎల్ టవర్ల కోసం రూ. 3.45 కోట్ల వ్యయం,
– "బాబు జగ్జీవన్ రామ్" పథకం కింద ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేత జరుగుతోందని మంత్రివర్యులు తెలిపారు. గిరిజనుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, రవాణా మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, భవిష్యత్తులో మరిన్ని పథకాలను అమలు చేస్తామని వివరించారు.

# ఏడాదికి మూడు పంటలు వేసేలా ప్రణాళికలు చేయాలి

## వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:
జిల్లాలోని రైతులు ఏడాదికి మూడు పంటలు వేసేలా ప్రణాళికలు చేయాలని జిల్లా కలెక్టర్‌డా. ఎన్.ప్రభాకర రెడ్డి వ్యవసాయాధికారులను ఆదేశించారు.ముఖ్యంగా వాణిజ్య పంటలపై రైతులు దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన పీజీఆర్ఎస్ గురించి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రతి వినతికి ఎండార్స్మెంట్ చేయాలన్నారు. ఆర్థికపరమైన సమస్యలతో పాటు ఆర్థికేతరసమస్యలు ఉంటాయాని, అటువంటి పరిష్కరించగలిగే వినతులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారునితో స్వయంగా మాట్లాడి, సమస్యను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. రెవిన్యూ శాఖలో వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరించలేమని, కానీ ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా సమాధానం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. %×ఎ=ూ% పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజా స్పందన మరింత ఇంప్రూవ్ కావాలని తెలిపారు. %×ఎ=ూ% కాల్ చేసే వారికి సంతృప్తి పరచడానికి మీరు చేసే ప్రణాళికలు సిద్ధం చేసి తెలియజేయాలన్నారు. %జూూ% డాక్యుమెంట్ అప్లోడ్ చేయు నిమిత్తం మంగళవారం ఉదయం 10.00 గంటలకు జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వివరించారు. వివిధ శాఖలపై పలు దిన పత్రికల్లో ప్రచురితమవుతున్న ప్రతికూల వార్తలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. సమస్యలపై వార్తలు రాక ముందే, ఆ సమస్యలను అధికారులు పరిష్కరించాలని సూచించారు.




అలాగే ప్రతికూల వార్తలు ప్రచురించిన రోజునే, ఆ సమస్యను పరిష్కరిస్తూ వార్తపై స్పందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరంకౌశల్, గృహ నిర్మాణం, ఇతర శాఖలపై కలెక్టర్ సమీక్షిస్తూ పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేశారు.ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా.ఎస్.మన్మథరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి టి.కొండలరావు,జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి పి.లక్ష్మణరావు, ఎల్డిఎం, జిల్లా ప్రణాళికా అధికారి ఎస్.ఎస్.ఆర్.పట్నాయక్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిందాల్ భూ బదలాయింపులు ఆపి చట్టాన్ని అమలు చేయమంటే బెదిరింపులా?

- ఎవరి ఆనందం కోసం పోలీసుల ఓవరాక్షన్?
- జిందాల్ బాధితుల వైపు పోరాడేవాళ్లను రోజు కొక్కరిని స్టేషన్కు పిలిపిస్తున్న వైనం.
- ఖండించిన సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ.



శృంగవరపుకోట. (ఎల్లోసింగం)
జిందాల్ అల్యూమినియం కర్మాగారం నిర్మిస్తామని నాలుగు పంచాయితీల లో గల 26 గ్రామాల ప్రజల నుండి సుమారు 1166 ఎకరాల భూమిని తీసుకొని నేటికి 18 ఏళ్లయినా భూమి తీసుకుని కంపెనీ కట్టని జిందాపై ఎటువంటి చర్య తీసుకోలేదు, బ్రతుకుతెరువులేని నిర్వాసితుకు 2013 చట్టం అమలు చేయడం లేదు, 1994 పంచాయతీ రాజ్ చట్టం అమలు చేయలేదు, జిందాల్ భూ సేకరణలో ఎటువంటి చట్టాలు అమలు చేయకుండా తీసుకున్న భూమిని వెంటనే భూముల కోల్పోయిన పేదలకు అప్పగించాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సుమారు 95 రోజులుగా నిర్వాసితులతో కలిపి పోరాటం చేస్తుంటే కొత్తగా జీవో నెంబర్ 14 ని తీసుకొచ్చి భూములను ప్లాట్లుగా వేసి అమ్ముకోడానికి సిద్ధపడుతుంటే ఇది చట్ట వ్యతిరేకమని ప్రశ్నిస్తున్న వారిని అర్బన్ పోలీస్ స్టేషన్కు పిలిచి పోలీసులు బెదిరింపు చర్యలకు దిగడం దుర్మార్గమని చట్ట ప్రకారం ఆ భూములను రైతులకు తిరిగి అప్పగించాలని ప్రభుత్వాలే చట్టాలను పాటించకపోతే ఇక పేదలకు న్యాయం ఎక్కడ జరుగుతుందని పలువురు ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

**గిల్లికజ్జాలాడితే సహించేది లేదు.**
**సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ.**

జిందాల్ భూముల వ్యవహారంలో ప్రభుత్వాలు చట్టాలను ఎందుకు అమలు చేయుట లేదు ఈ ఓవరాక్షన్ ఎవరు ఆనందం కోసం చేస్తున్నారో ప్రజలకు అర్థమవుతుంది. ఇటువంటి గిల్లికజ్జాలు ఆడితే సహించేది లేదు 2013 భూ చట్ట ప్రకారం భూములు తిరిగి బాధితులకు ఇవ్వాలి, కంపెనీలు కట్టలేని భూములన్ని అమరావతిలోనూ పశ్చిమబెంగాల్లోనూ తిరిగి రైతులకు ఇచ్చారు. ఆ చట్టాలు ఎక్కడ ఎందుకు అమలు కావడ లేదు, ఆ చట్టాలు ఇక్కడ వర్తించవా ప్రతిరోజు 80 నుండి 100 మంది 2013 భూ చట్ట ప్రకారం భూములను వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న దాంట్లో న్యాయం ఉంది. బెదిరింపు చర్యలతో ఉద్యమాలను ఆపలేరు చట్టాలను అమలు చేసి ప్రజలమన్నలను పొందండి. ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చల్లా జగన్ నో సోమవారం పోలీసులు స్టేషన్ కి తీసుకెళ్లిన విషయమై డిఎస్పి తో మాట్లాడాను జిందాల్ బాధితులు చేస్తున్న పోరాటంలో న్యాయం ఉంది చట్టాన్ని అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో మున్ముందు పోరాటాన్ని తీవ్రతరం చేస్తాము

# ఘనంగా కోట దుర్గ నవరాత్రి ఉత్సవాలు



సీతంపేట సెప్టెంబర్ 22(ఎల్లో సింగం)
పట్టణంలో కోట దుర్గమ్మదసరా నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 7:30గంటలకు అమ్మవారిరాటయ్యగా 8 గంటలనుంచి నిజరూప దర్శనంఅమ్మవారిని కల్పించారు. సుమారు 30,000 మంది వరకుచుట్టుపక్కల నుంచి యాత్రికులు ఆలయానికి వచ్చిఅమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వాహఅధికారి వివి సూర్యనారాయణ దగ్గరుండి ఏర్పాట్లుపర్యవేక్షించారు. కూలైన్ ద్వారా భక్తులకు అమ్మవారిదర్శనానికి కల్పించారు. వంద రూపాయలు, రూ.30టిక్కెట్లు కూడా విక్రయించారు. వచ్చిన యాత్రికులకుఅన్న ప్రసాద సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఆలయఅభివృద్ధి కమిటీ అధ్యక్షులు పల్లా కొండలరావుఆధ్వర్యంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గంటా సంతోష్ కుమార్తో పాటు మరికొంతమంది దగ్గరుండి అన్నప్రసాద కార్యక్రమాన్ని పరివేక్షించారు. డిఎస్పిఎం.రాంబాబు, తహాశీల్దార్ రాధాకృష్ణమూర్తి దగ్గరుండిఏర్పాట్లు పర్యవేక్షించారు. క్యూలైన్లతో పాటు వచ్చినయాత్రికులకు సౌకర్యాలు అందుతున్నాయా లేదా అన్నదానిపై ఆరా తీశారు.ప్రముఖుల తాకిడిఎమ్మెల్యే నిమ్మక జయకష్ణ దంపతులుముందుగా కోట దుర్గమ్మ వారికి పట్టు వస్త్రాలుసమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులులక్ష్మీ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఓటరు జాబితాల సవరణపై శిక్షణ !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:–
ఓటరు జాబితాల సవరణలపై స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ బలివాడ గౌరీశంకరరావు ఆధ్వర్యంలో 264 మంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా 22 సంవత్సరాల నాటి ఓటర్ల జాబితాతో 2025 సంవత్సరం జాబితా నాటి ఓటర్ల జాబితా సరిపోల్చి అవసరమైన చోట సవరణ చేయాలని సూచించారు. మృతి చెందిన ఓటర్ల తొలగింపు, జాబితాలో తప్పులు సవరణ, ఫోటో ఓటరు గుర్తింపు కార్డులతో సమస్యలను అధిగమించడం తదితర అంశాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశం నిర్వహించి ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించాలని బూత్ లెవెల్ అధికారులకు ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గౌరీ శంకరరావు ఆదేశించారు...

# చెరువులో దిగి ఇద్దరు విద్యార్థినుల మృతి

సీతంపేట (ఎల్లోసింగం)
సీతంపేట మండలం పెద్దగూడు పంచా యతీ అచ్చుబ గ్రామంలో సోమవా రం ఈ విషాదకం ఘటన చోటు చేసుకుంది.



గ్రామానికిచెందిన కొండగొర్రి మౌనిక(12), పాలకఅంజలి(11) సోమవారం గ్రామ సమీపంలోని చెరువు(చిన్న బంద)లో మునిగిమృతి చెందారు. గ్రామంలో పెద్దవాళ్లుబయట ప్రాంతాలకు వెళ్లిపోవడం, సమాచారం ఆలస్యంగా తెలియడంతో బాలికలను కాపాడలేకపోయారు. వీరిద్దరూముత్యాలు బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. పండగ కోసంఇంటికి వచ్చిన వీరు ప్రాణాలు కోల్పోయారు. కుమార్తెలను విగత జీవులుగా చూసి మౌనిక తల్లిదండ్రులు సుశీల, వల్లభరావు, అంజలి తల్లిదండ్రులు సుజాత, రాజారావు, ఇతర కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. పాఠశాల హెచ్ఎం హెచ్. శ్రావణి మృతుల కుటుంబాలనుపరామర్శించారు. వీఆర్వో నిర్మల, దోనుబాయి ఏఎస్సై త్రినాథరావుఘటన వివరాలు సేకరించారు. సీతంపేట ఇన్చార్జి ఎస్సైమస్తాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in